టెన్నిస్ దిగ్గజం నాదల్ రిటైర్ 8

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 71 | విజయవాడ, శుక్రవారం 11 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 11 October 2024 | Rs

హాన్‌కాంగ్‌కు సాహిత్యంలో నోబెల్

స్టాక్‌హోం : సాహిత్య రంగంలో విశేష కృషి చేసినందుకు గాను దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌ను నోబెల్ బహుమతి వరించింది. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును గెలుచుకున్న తొలి దక్షిణ కొరియా రచయిత్రి కాంగ్. గాఢత కలిగిన తన వచన కవిత్వంతో మానవ జీవితంలోని దుర్బలత్వాన్ని, చారిత్రక తప్పిదాలను ఎత్తి చూపినందుకు ఆమెకు ఈ పురస్కారం దక్కిందని నోబెల్ అకాడమీ పేర్కొంది. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జూ నగరంలో 1970లో జన్మించిన హాన్ కాంగ్ తొమ్మిదేళ్ల వయసులో సియోల్‌కు తరలివచ్చేశారు. ఆమె కుటుంబానికి సాహితీ నేపథ్యముంది. ఆమె తండ్రి ప్రముఖ నవలా రచయిత. రచనా వ్యాసంగంతో పాటూ కళలు, సంగీతానికి కాంగ్ తన జీవితాన్ని అంకితం చేశారని అకాడమీ పేర్కొంది. 1993లో పలు పద్యాల ప్రచురణతో ఆమె కెరీర్ ఆరంభమైంది. 'ది వెజిటేరియన్' నవలతో ఆమె అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు గాంచారు.

అంగట్లో బీమా డేటా

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీదారుల సమాచారం లీక్

లక్షన్నర డాలర్లకు అమ్మకానికి పెట్టిన కంపెనీ అధికారి

దర్యాప్తు చేస్తున్నట్లు సంస్థ వెల్లడి

చెన్నయ్ : స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన పాలసీదారుల సమాచారం పెద్ద ఎత్తున లీక్ అయిన ఉదంతంలో ఆ సంస్థకు చెందిన చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అధికారి (సిఐఎస్‌ఓ) ప్రమేయం బయటపడింది. సిఐఎస్‌ఓ అందించిన స్టార్ పాలసీదారుల డేటాను సెన్‌జెన్ అనే హ్యాకర్ తన వెబ్‌సైటులో అమ్మకానికి పెట్టాడు. వినియోగదారుల పూర్తి సమాచారాన్ని ఆ అధికారి ఈ-మెయిల్ ద్వారా అందజేశాడని హ్యాకర్ చెప్పాడు. బ్రిటన్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జాసన్ పార్కర్ ఈ లీకేజ్ తంతును కనిపెట్టారు. హ్యాకర్ వెబ్‌సైటును చూసిన పార్కర్... ఆ సమాచారంపై ఆరా తీశారు. డేటాను ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. దీంతో అతను సిఐఎస్‌ఓతో జరిపిన ఛాటింగ్‌ను, ఈ-మెయిల్ సంభాషణను, స్క్రీన్ రికార్డింగును చూపాడు.

గంపగుత్తగా బేరం పెట్టి...

'నేను ఈ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించాను. అది నకిలీ వీడియో కాదని, అందులో మార్పులేవీ చేయలేదని భద్రతా పరిశోధకుడిగా నాకు తెలుసు. బ్రౌజింగ్ చేస్తున్నప్పుడే ఈ-మెయిల్స్‌ను లోడ్ చేశారు. కాబట్టి మోసగించడం లేదా ఎడిట్ చేయడం సాధ్యం కాదు. ఈ వ్యవహారంపై స్వతంత్ర ప్రభుత్వ సంస్థ చేత విచారణ జరిపించాల్సిన అవసరం ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను' అని పార్కర్ తెలిపారు. పాలసీదారులు, వారి క్లయిములకు సంబంధించి తన వద్ద 7.24 టిబి డేటా ఉన్నదని హ్యాకర్ చెప్పాడు. అందులో పాలసీదారుల పేర్లు, ఫోన్ నెంబర్లు, చిరునామాలు, వైద్య రికార్డులు, పాన్, పాలసీ వివరాలు, క్లెయిమ్ మొత్తాల సమాచారం ఉంది. కొందరు పాలసీదారుల సమాచారాన్ని హ్యాకర్ శాంపిల్‌గా ప్రదర్శించాడు కూడా. సమాచారాన్ని విక్రయించేందుకు ఓ ఛాట్‌బాట్‌ను ఏర్పాటు చేశాడు. మొత్తం సమాచారాన్ని గంపగుత్తగా లక్షన్నర డాలర్లకు అమ్మేస్తానని బేరం పెట్టాడు.

ఆ వివరాలు వాస్తవమే

పార్కర్‌కు హ్యాకర్ అందించిన పాలసీదారుల సమాచారం వాస్తవమా? కాదా? అని తెలుసుకునేందుకు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక వారిలో కొందరిని సంప్రదించింది. వీరిలో ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నారు. వారంతా ఆ వివరాలు వాస్తవమైనవేనని ధ్రువీకరించారు. ఓ సంస్థకు చెందిన ఐటి బృందంలో పనిచేస్తున్న వెంకటరాఘవన్ ఈ ఉదంతంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'మేము మా వ్యక్తిగత సమాచారాన్ని స్నేహితులతో కూడా పంచుకోము. కానీ ఈ కంపెనీపై నమ్మకం ఉంచి ఇచ్చాము. నా గుర్తింపును రుణ మోసం కోసమో లేదా ఇతర క్రిమినల్ చర్యల కోసమో దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. దీనిపై కంపెనీ తక్షణమే స్పందించి, ఆ వెబ్‌సైట్లను బ్లాక్ చేసే ప్రయత్నం చేయాలి. అత్యవసర బృందాలను రంగంలోకి దింపి పబ్లిక్ డొమైన్ నుండి ఆ డేటాను తీసుకోవాలి. ఎందుకంటే వ్యక్తులుగా ఎవరూ ఈ పని చేయలేరు' అని ఆయన చెప్పారు.

స్టార్ హెల్త్ ఏమన్నదంటే...

ఈ ఉదంతంపై స్టార్ హెల్త్ స్పందించింది. కొంత సమాచారం సేకరించి ఉండవచ్చునని అంటూ దీనిపై కూలంకుషంగా, క్షుణ్ణంగా ఫోరెన్సిక్ దర్యాప్తు జరుపుతున్నామని తెలిపింది. విచారణకు స్వతంత్ర సైబర్ సెక్యూరిటీ నిపుణులు నేతృత్వం వహిస్తున్నారని చెప్పింది. జరిగిన మోసాన్ని ఇన్సూరెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ రెగ్యులేటరీ అధికారుల దృష్టికి తీసికెళ్లామని తెలియజేసింది. స్టార్ హెల్త్ సంస్థ తన సిఐఎస్‌ఓని వెనకేసుకొచ్చింది. విచారణలో ఆయన సహకరిస్తున్నారని, ఆయన తప్పు చేసినట్లు ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ధారణకు రాలేదని చెప్పింది. తన పాలసీదారుల సమాచారాన్ని ప్రచురించకుండా, అందించకుండా మెసేజింగ్ ప్లాట్‌ఫారం టెలిగ్రామ్‌ను, ఐటి మేనేజ్‌మెంట్ సర్వీస్ కంపెనీ క్లౌడ్‌ఫేర్‌ను నిరోధించాలంటూ స్టార్ హెల్త్ కంపెనీ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేసింది.

ఏ రాష్ట్ర కేడర్ ఆ రాష్ట్రానికే

- ఐఎఎస్‌ల కేడర్ విభజనపై కేంద్రం కీలక నిర్ణయం
- ఈ నెల 16లోగా రిపోర్టు చేయాలని ఆదేశం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న అఖిల భారత సర్వీసు అధికారుల కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమను తెలంగాణకు కేటాయించాలన్న పలువురు ఐఎఎస్, ఐపిఎస్‌ల అభ్యంత రాలను తోసిపుచ్చింది. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కేడర్‌కు కేటాయించిన ఐఎఎస్ అధికారులు వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతితో పాటు ఐపిఎస్‌లు అంజనీ కుమార్, అభిషేక్ మొహంతి తదితరులు ఇప్పటి వరకు తెలంగాణలోనే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పరిస్థితుల రీత్యా తమను తెలంగాణాకే కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. అయితే, వారి అభ్యర్థనను తాజాగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. వారిని ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని, 16లోగా విధుల్లో చేరాలని ఆదేశించింది. అదే విధంగా తెలంగాణా కేడర్ అయినప్పటికీ ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోనే పనిచేస్తున్న ఐఎఎస్ అధికారులు ఎస్-ఎస్ రావత్, అనంత్ రాము, సృజన, శివశంకర్ లోతేటిలను సైతం రిలీవ్ చేస్తూ డిఒపిటి ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు డిఒపిటి అండర్ సెక్రటరీ అన్షుమాన్ మిశ్ర బుధవారం తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ సిఎస్‌లకు లేఖ రాశారు. ఆయా అధికారులకు కూడా వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అధికారులను ఏపి, తెలంగాణలకు కేంద్రం సర్దుబాటు చేసింది. అయితే వారిలో కొందరు. వివిధ కారణాలను చూపిస్తూ తమను తెలంగాణ కేడర్‌కు మార్చాలని కోరారు. ఇదే విషయంపై గతంలో క్యాట్‌ను కూడా ఆశ్రయించారు. వారి అభ్యర్థనను అంగీకరించిన క్యాట్ వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్రం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గత మార్చి నెలలో దీనిపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు ఆ అభ్యర్థనలను మరోసారి పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం అభ్యంతరాల పరిశీలనకు విశ్రాంత ఐఎఎస్ అధికారి దీపక్‌ను నియమించింది. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం అధికారుల అభ్యర్థనలను తోసిపుచ్చుతూ తాజాగా కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ముంబయిలో రతన్‌టాటాకు నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రతన్ టాటాకు తుది వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ముంబయి : ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటాకు గురువారం కడసారి వీడ్కోలు పలికారు. 86 ఏళ్ల రతన్ టాటా ముంబయిలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు కన్నుమూశారు. రతన్ టాటా ఆరోగ్యం క్షీణించి.. హాస్పిటల్‌లో చేరారని సోమవారం వార్తలు రావడంతో అదే రోజు తన ఆరోగ్యం పట్ల ఎవరూ ఆందోళన చెందవద్దని ఎక్స్ వేదికగా ప్రకటించినప్పటికీ.. మూడు రోజుల్లోనే ఆయన తుది శ్వాస విడిచారు. గురువారం ఉదయం ఆయన నివాసం నుంచి దక్షిణ ముంబయిలోని ఎన్‌సిపిఎ గ్రౌండ్‌కు ఆయన భౌతిక కాయాన్ని తరలించారు. అక్కడి నుంచి వర్లి శ్మశాన వాటిక వరకు రతన్ టాటా అంతిమయాత్ర జరిగింది. పాత తరానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తకు ముంబయి వాసులు ఘనంగా తుది వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. కేంద్రం తరపున హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు.

రతన్ టాటా 1937 డిసెంబర్ 28న ముంబయిలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు నావల్ టాటా, సూని టాటా. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్ బాయి టాటా వద్ద పెరిగారు. 1981లో తొలిసారి టాటా ఇండస్ట్రీస్ ఛైర్మన్ అయ్యారు. ఆరు ఖండాల్లోని వంద దేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నాయకత్వం వహించారు. టాటా గ్రూపు వ్యాపార సామ్రాజ్యాన్ని నాలుగు బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లు దాటించారు. లక్ష రూపాయలకే నానో కారును తీసుకొచ్చారు. 1991 నుంచి 2012 వరకూ టాటా గ్రూపు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)ను తీర్చిదిద్దారు. బ్రిటిష్ లగ్జరీ కార్ల బ్రాండ్లు జాగ్వార్, ల్యాండ్ రోవర్‌ను 2008లో 2.3 బిలియన్ డాలర్లకు టాటా మోటార్స్ కొనుగోలు చేసింది. 2000 సంవత్సరంలో బ్రిటిష్ టీ సంస్థ టెట్లీని స్వాధీనం చేసుకున్నారు. ఆంగ్లో డచ్ స్టీల్ తయారీ కంపెనీ కోరస్‌ను 2007లో కొనుగోలు చేసింది. భారత దేశంలోనే డిజైన్ చేసి తయారు చేసిన మొదటి కార్ మోడల్‌గా టాటా ఇండికా నిలిచింది. 2000లో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్‌తో ఆయనను భారత ప్రభుత్వం సత్కరించింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయనకు ఎక్స్‌లో కోటి 30 లక్షల మంది, ఇన్‌స్టాగ్రామ్‌లో కోటి మంది ఫాలోవర్లు ఉన్నారు. రతన్ టాటా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు ప్రముఖులు, పారిశ్రామిక సంఘాలు సంతాపం వ్యక్తం చేశాయి.

ప్రధాని సంతాపం

"రతన్ టాటా అసాధారణ మానవతావాది. బోర్డు రూం కార్యకలాపాలకు మించి దేశానికి అమూల్య సేవలందించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన నైజం. రతన్ ధోరణి ఆచరణాత్మకం. దయార్ధ హృదయంతో మెరుగైన సమాజం కోసం కృషి చేశారు." అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. భారత పారిశ్రామికరంగ టైటాన్ పద్మవిభూషణ్ రతన్ టాటా మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ తన సంతాప సందేశంలో పేర్కొంది. "ఒక అసాధారణ నాయకుడికి వీడ్కోలు. టాటా గ్రూపునే కాకుండా దేశ రూపరేఖలు మార్చిన ఘనత ఆయనకు దక్కుతుంది. నాకు ఆయన మిత్రుడు, మార్గదర్శి, గురువు, అనేక ప్రత్యేకతలతో వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపించారు" అని టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు.

మిర్చి ధరలు పతనం

- గత పక్షం రోజులుగా నేల చూపులు
- ఇతర రాష్ట్రాలలో ఉత్పత్తి పెరిగిందనే సాకు 2

బన్ని ఉత్సవానికి పోలీసు పహారా 3

- అగ్గి దివిటీలు, ఇనుప రింగుల కర్రలపై నిషేధం

గాజా స్కూలుపై ఇజ్రాయిల్ దాష్టీకం

- 28మంది మృతి, 54 మందికి తీవ్రగాయాలు
- సైనిక కాన్వాయ్‌పై హమాస్ దాడి
- లెబనాన్‌లో ఐరాస స్థావరాలపై దాడులు

గాజాలో ఆసుపత్రి వద్ద చిన్నారుల మృతదేహాలతో గుండెలవిసేలా విలపిస్తున్న కుటుంబ సభ్యులు

దేర్ అల్ బాలాహ్, గాజా, బీరుట్ : గాజాపై ఇజ్రాయిల్ కర్కశ దాడులు కొనసాగుతున్నాయి. నిర్వాసితులైనవారు తలదాచుకున్న స్కూలుపై ఇజ్రాయిల్ ఆర్మీ దాడులు చేయడంతో 28మంది ప్రాణాలు కోల్పోగా, మరో 54మంది తీవ్రంగా గాయపడ్డారు. దాడి చేయడానికి ముందు ఇజ్రాయిల్ ఆర్మీ ఎటువంటి హెచ్చరికలు చేయలేదు. బాంబు దాడుల ధాటికి పిల్లలు, మహిళల శరీరాలు ఛిద్రమై రోడ్లపై చెల్లాచెదురుగా పడివున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దుస్తులను బట్టి అందులో తమ వారెవరో గుర్తించడానికి కుటుంబ సభ్యులు తంటాలు పడుతున్నారు. క్షతగాత్రులను, మృతదేహాలను అంబులెన్సుల్లో దేర్ అల్ బాలాహ్‌లోని అల్ అక్సా ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఖాన్ యూనిస్ నగరంలో నలుగురు పాలస్తీనియన్లను, జాబాలియా శరణార్ధ శిబిరంలో ముగ్గురిని ఇజ్రాయిల్ బలగాలు హత్య చేశాయి. వరుస దాడులతో పరిస్థితులు భయానకంగా మారడంతో ఉత్తర గాజాలో ఐక్యరాజ్య సమితి స్కూళు,, ఆస్పత్రులను మూసివేశారు. ఏడాది కాలంగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు గాజాలో 42,065మంది మరణించగా, 97,886 మంది గాయపడ్డారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ సాయుధ వాహనాలు, సైనికులు వున్న ప్రాంతంపై తాము దాడి జరిపినట్లు హమాస్ తెలిపింది.

లెబనాన్‌లో యుఎన్ బలగాలపై దాడులు

మరోవైపు లెబనాన్ దక్షిణ సరిహద్దుల్లో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక బలగాలు వున్న స్థావరాలపై ఇజ్రాయిల్ దాడులు జరిపింది. ఈ దాడిలో ఇద్దరు శాంతి పరిరక్షకులు గాయపడ్డారు. సరిహద్దుకు దగ్గరగా వున్న స్థావరాల మిగతా 2లో

విదేశాల నుండి మద్యం షాపులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం షాపులకు విదేశాల నుండి కూడా దరఖాస్తులు అందుతున్నాయి. అమెరికాతో పాటు పలు యూరప్ దేశాల నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం గురువారం సాయంత్రానికి ఒక్క అమెరికా నుండే 20 దరఖాస్తులు దాఖలయ్యాయి. పలు యూరప్ దేశాల నుండి కూడా మద్యం షాపుల కోసం పోటీ పడుతున్నారు. వీరిలో కొందరు తమ బంధువుల తరపున దరఖాస్తులు పెడుతుండగా, మరికొందరు నేరుగా తమ పేరుమీదనే దరఖాస్తు చేస్తున్నట్లు సమాచారం. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేయడానికి అవకాశం ఇవ్వడంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వారితో పాటు విదేశాల్లో ఉన్న వారు కూడా స్పందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

షెడ్యులు ప్రకారం దరఖాస్తుల దాఖలుకు నేటితో గడువు ముగియనుంది. గురువారం రాత్రి 8 గంటల సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 65,424 దరఖాస్తులు అందాయి. డిపాజిట్ల ద్వారానే రూ.2వేల కోట్లు ఆదాయం గడించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 1,308 కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి అందింది. దీంతో దరఖాస్తులకు మరింత గడువు పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం.

జమిలి అప్రజాస్వామికం

ఆ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలంటూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జమిలి ఎన్నికలు పార్లమెంటరీ వ్యవస్థను మంటగలుపుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని, ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. అధికార వికేంద్రీకరణను, ప్రజాస్వామ్యంలో ప్రజా భాగస్వామ్యాన్ని ధ్వంసం చేసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అమలును కేంద్రం ఉపసంహరించుకోవాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలన్న అత్యున్నత స్థాయి కమిటీ సూచన దేశంలో వైవిధ్యానికి తావు లేకుండా చేస్తుందని తీర్మానం ప్రవేశపెడుతూ మంత్రి ఎంబి రాజేష్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఐదేళ్లు పూర్తికాని శాసనసభల కాలపరిమితిని తగ్గించాలని అత్యున్నత కమిటీ ప్రతిపాదించిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, ఎన్నుకున్న ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య హక్కులను తీవ్రంగా ఉల్లంఘిస్తుందని, ప్రజల సార్వభౌమాధికారాన్ని సవాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి కూడా నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ సమాఖ్య నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ కర్తవ్యాన్ని అతిక్రమించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. అవిశ్వాస తీర్మానంతో ప్రభుత్వాన్ని గద్దె దించి, అసెంబ్లీని రద్దు చేస్తే, ఉప ఎన్నికల ద్వారా ఏర్పడే అసెంబ్లీకి గత ప్రభుత్వ పదవీకాలం మాత్రమే మిగిలి ఉంటుందని కమిటీ సిఫార్సు చేస్తోందని విమర్శించారు. ఇది ఖర్చు తగ్గించే చర్య అనే వాదనకు విరుద్ధంగా ఉందని, ఎన్నికలను ఖర్చుగా చూడడం అప్రజాస్వామికమని అన్నారు. ఇది సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే, రాష్ట్రాల హక్కులను హరించి, ప్రజల సార్వభౌమాధికారాన్ని సవాలు చేసే చర్య అని చెప్పారు. కేంద్రీకృత ప్రభుత్వ వ్యవస్థను సాకారం చేయాలన్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఎజెండాను అమలు చేసే ప్రయత్నమిదని విమర్శించారు. ఇది శాసనసభ అధికారాలను, హక్కులను నిర్వీర్యం చేస్తుందని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

ఎన్‌సి శాసనసభా పక్ష నేతగా ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష నేతగా ఒమర్ అబ్దుల్లా గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ పార్టీ అధ్యక్షులు ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. ఎన్నికల ముందు పొత్తు కుదుర్చుకున్న భాగస్వామ్య పక్షాల నేతలు శుక్రవారం సమావేశమై, ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు. తనను నాయకుడిగా ఎన్నుకున్నందుకు ఒమర్ అబ్దుల్లా సహచర ఎంఎల్‌ఎలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శాసనసభా పక్ష సమావేశం ముగిసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏడుగురు ఇండిపెండెంట్ ఎంఎల్‌ఎల్లో నలుగురు నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతు ప్రకటించారని, దాంతో పార్టీ బలం 46కి పెరిగిందని ఒమర్ చెప్పారు. కాంగ్రెస్‌తో చర్చలు జరుగుతున్నాయని, నిర్ణయం తీసుకోవడానికి వారికి ఒక రోజు అవకాశం ఇచ్చామని తెలిపారు. వారు కూడా మద్దతు తెలుపుతూ లేఖ ఇస్తే ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమవుతుందని చెప్పారు. ఇటీవలి ఎన్నికల్లో 42 స్థానాలు గెలుచుకుని నేషనల్ కాన్ఫరెన్స్ ఏకైక పెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ - 6, సిపిఎం ఒక సీటు గెలుచుకున్నాయి. దీంతో 90మంది సభ్యులు కలిగిన అసెంబ్లీలో ఎన్‌సికి మెజారిటీ లభించింది.

అమరావతి మాస్టర్ ప్లానుకు అడ్డంకులు

- పశ్చిమ జాతీయ రహదారి నిర్మాణంతో దెబ్బతిన్న ప్రణాళిక
- జంక్షన్ల ఏర్పాటుపై కేంద్రం వద్దకు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని నగరం అమరావతి మాస్టర్‌ప్లాను అమలు విషయంలో కొత్త సమస్య వచ్చిపడింది. కొత్తగా చిన అవుటపల్లి నుండి చినకాకాని వరకూ నిర్మించిన విజయవాడ పశ్చిమ జాతీయ రహదారి ఈ సమస్యకు కారణంగా మారింది. రాజధాని మాస్టర్‌ప్లానులో పేర్కొన్న రోడ్లకు చాలాచోట్ల అండర్‌పాసులు వదలకుండానే ఈ రోడ్డును నిర్మించేశారు. దీంతో అమరావతి మాస్టర్‌ప్లాను రెండు ముక్కలుగా మారింది. జాతీయ రహదారికి తూర్పు,పడమర ప్లాన్లుగా చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మరలా కొత్త ప్లాను రూపొందించాల్సిఉందన్న అభిప్రాయాన్ని సిఆర్‌డిఎ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అమరావతి నిర్మాణానికి ఒకటీ రెండు నెలల్లో నిధులు వస్తాయని ప్రభుత్వం చెబుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కన్సల్టెంట్లు నివేదికలు తయారు చేస్తుండగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అమరావతిలో రోడ్డు గ్రిడ్‌కు సంబంధించి తొలుత ఇచ్చిన మాస్టర్‌ప్లానులో స్వల్ప మార్పులు చేసి 2017 మార్చిలో మరో ప్లాను విడుదల చేశారు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం తొలుత ఇచ్చిన మ్యాపే ప్రచారం జరుగుతోంది. తరువాత ఇచ్చిన మ్యాపు పెద్దగా ప్రచారంలోకి రాలేదు. దీనిలో గతంలో ప్రతిపాదించిన జాతీయ రహదారి మిగతా 2లో

మిర్చి ధరలు పతనం

- గత పక్షం రోజులుగా నేల చూపులు
- ఇతర రాష్ట్రాలలో ఉత్పత్తి పెరిగిందనే సాకు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో గత కొన్ని రోజులుగా ధరలు తగ్గుతున్నాయి. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉన్న సరుకు ఎక్కువగా యార్డుకు వస్తోంది. ప్రస్తుతం జిల్లాలోని 130 కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 50 లక్షల టిక్కిల నిల్వలు ఉన్నాయి. గత సీజన్‌లో ఉత్పత్తి అయిన పంటను కొంత మంది వ్యాపారులు, ఎక్కువ మంది రైతులు కోల్డ్ స్టోరేజీల్లో భారీగా నిల్వ చేశారు. ఆ సీజన్‌లో ధరలు ఆశాజనకంగా లేకపోవడం వల్ల అన్ సీజన్‌లో మంచి ధరలు వస్తే అమ్ముకోవాలనుకున్న రైతుల ఆశలు నెరవేరడం లేదు. గత కొంత కాలంగా ధరలు తగ్గుతూ వస్తున్నాయి.

రాష్ట్రంలోని మిర్చికి డిమాండ్ తగ్గింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తెలంగాణలో మిరప పంట విస్తీర్ణం పెరగడంతో మన రాష్ట్రంలోని మిర్చికి డిమాండ్ తగ్గింది. ఈ ఏడాది ఖరీఫ్, రబీలో కలిపి 6 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారని అధికారుల అంచనా. కర్నూలు, నంద్యాల, అనంతపురం, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, ఏలూరు తదితర జిల్లాల్లో ఈ ఏడాది మిర్చి సాగు పెరిగింది. ఇతర ప్రాంతాల నుంచి గుంటూరు యార్డుకు

సరుకు ఎక్కువగా రావడంతో స్థానికంగా ఉత్పత్తి అయిన సరుకుకు డిమాండ్ తగ్గిందని వ్యాపారులు తెలిపారు. గత నెలలో ఉన్న ధరలకు ప్రస్తుతం ఉన్న ధరలకు క్వింటాల్‌కు రూ.3 వేల వరకు తగ్గింది. నాన్ ఎసి రకం తేజా బెస్టు క్వాలిటీ రకం కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.18,500గా ఉందని అధికారులు తెలిపారు. బాడిగ రకం కనిష్ట ధర రూ.9 వేలు ఉండగా గరిష్ట ధర రూ.16,500 ఉంది. గత ఏడాది ఇదే సీజన్‌లో గరిష్ట ధర రూ.20 వేల వరకు పలికింది. ఎసి రకాలలో తేజ క్వింటాల్ కనిష్ట ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.18,300ల వరకు పలికింది. బాడిగ కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.15 వేలుగా ఉంది. గత నెలలో ఈ ధరలు మరో రూ.3 వేలు అదనంగా వచ్చాయి. సాధారణ రకాలు కూడా కనిష్ట ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.16 వేల వరకు ఉన్నాయి. రాష్ట్రంలో గతేదాడి అధిక వర్షాలు, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గినా ధరలు పెరగలేదు. ఈ ఏడాది జనవరి నుంచి మే నెల వరకు కూడా ధరలు నిరాశజనకంగానే ఉన్నాయి. దీంతో ఎక్కువ మంది రైతులు కోల్డ్ స్టోరేజీల్లో ఉంచారు. మొత్తం 70 లక్షల టిక్కిలు కోల్డ్ స్టోరేజీల్లో ఉంచగా గత మూడు నెలల వ్యవధిలో 20 లక్షల టిక్కిలు మాత్రమే అమ్ముడుపోయాయి. మిగిలిన సరుకు ఇంకా రెండున్నర నెలల వ్యవధిలోనే అమ్ముకోవాల్సి ఉంది. డిసెంబరు చివరి నాటికల్లా మళ్లీ కొత్త సరుకు మార్కెట్‌కు రానుంది. దీంతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసినా ధరలు ఆశాజనకంగా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్, చైనాకు ఎగుమతులు లేవని, ఈ ప్రభావం కూడా ధరల పతనానికి కారణమని ప్రముఖ మిర్చి వ్యాపారి పులగం సురేష్ తెలిపారు. మలేషియా, సింగపూర్, శ్రీలంకు మాత్రమే ఎగుమతి ఆర్డర్లు ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాలలో పంట విస్తీర్ణం, ఉత్పత్తి పెరగడం వల్ల దేశీయ మార్కెట్‌లోనే కొంత డిమాండ్ తగ్గిందన్నారు.

223 జిఒ విడుదల హర్షణీయం

- మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు

ప్రజాశక్తి -తిరుమల

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎంఎస్ 223 జిఒ ఉత్తర్వులపై శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు హర్షం వ్యక్తం చేశారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఆగమ కార్యకలాపాల్లో అధికారుల జోక్యం ఉండకూడదన్నారు. అభిషేకాలు, ఉత్సవాలు, కుంబాభిషేకాలు మొదలైన వాటిలో సీనియర్ అర్చకులతో సంప్రదింపులు చేయాలని అధికారికంగా జిఒ జారీ చేయడం శుభపరిణామమన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాధురిపై కేసు

ప్రజాశక్తి - తిరుమల

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఆయన సన్నిహితురాలు మాధురిపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల తిరుమల కొండపై దువ్వాడ, మాధురి చేసిన ఫొటోషూట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. శ్రీవారి పుష్కరిణితో పాటు ఆలయం వద్ద ఫొటోషూట్ చేసినట్టు మాధురిపై ఆరోపణలు వచ్చాయి. దీంతో విజిలెన్స్ అధికారులు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెక్షన్ 292, 296 కింద వారిపై కేసు నమోదయ్యింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

నెల్లూరు జెడ్పీ సీఈవోకు హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి -అమరావతి

జిల్లా పరిషత్ పరిధిలో పనిచేసే సిబ్బంది, ఉద్యోగుల బదిలీకి తన అనుమతి లేకుండా బదిలీలు చేశారంటూ జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ దాఖలు చేసిన పిటిషన్‌లో హైకోర్టు జెడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)కు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సీఈవోను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 14కి వాయిదా వేస్తూ జస్టిస్ వడ్డిబోయన సుజాత గురువారం ఆదేశాలు జారీ చేశారు. జెడ్పీ సీఈవో చేసిన మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్లు (ఎంపీడీవో), జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపీ), మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ)ల్లో పనిచేసే ఉద్యోగుల, సిబ్బంది బదిలీలను అడ్డుకోవాలని పిటిషనర్ న్యాయవాది వాదించారు. బదిలీల ఫైల్‌ను గత నెల 22న చైర్‌పర్సన్‌కు పంపామని, ఆమె సంతకం కూడా చేశారని సీఈవో లాయర్ చెప్పారు.

యథావిధిగా స్విగ్గీ సేవలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆంధ్రప్రదేశ్‌లో స్విగ్గీ సేవలు యాథావిధిగా కొనసాగుతాయని ఎపి హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్‌వి స్వామి తెలిపారు. విజయవాడలోని భారతీనగర్లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14 నుండి స్విగ్గీ సేవలు నిలిపివేస్తున్నట్లు గతంలో ప్రకటించామని తెలిపారు. అయితే స్విగ్గీ జాతీయ, రాష్ట్ర ప్రతినిధులు తమతో చర్చలు జరిపి తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. దీంతో యథావిధిగా స్విగ్గీ సేవలను కొనసాగిస్తామని తెలిపారు. స్విగ్గీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ కన్వీనర్ రమణ మాట్లడుతూ నవంబర్ 12 నుండి తమ డిమాండ్లు అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు చెందిన హోటల్స్ అసోసియోషన్ సభ్యులు, స్విగ్గీ, జుమాటో సభ్యులు పాల్గొన్నారు.

గాజా స్కూలుపై ఇజ్రాయిల్ దాష్టీకం

(మొదటి పేజీ తరువాయి)

నుండి ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ కోరినప్పటికీ యుఎన్ఐఎఫ్ఐఎల్ తిరస్కరించింది.

నెతన్యాహుకు బైడెన్ ఫోన్ కాల్

మరోవైపు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఫోన్ చేశారు. ఇజ్రాయిల్‌కు పూర్తి స్థాయిలో తమ మద్దతుందని బైడెన్ హామీ ఇచ్చారు. కమలా హారిస్ కూడా ఈ చర్చలో పాల్గొన్నట్లు వైట్‌హౌస్ తెలిపింది. ఇరాన్‌పై దాడి చేసే అంశంపై ఇరువురు నేతలు దాదాపు 30 నిముషాలు చర్చించినట్లు అధ్యక్ష భవనం వర్గాలు పేర్కొన్నాయి.పశ్చిమాసియాలో పరిణామాలపై కతార్ విదేశాంగ మంత్రితో కీలకమైన చర్చలు జరిపినట్లు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ భాగే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయని లెబనాన్ తాత్కాలిక ప్రధాని నజీబ్ మికాతి చెప్పారు. అమెరికా, ఫ్రాన్స్ నేతల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు.



రతన్ టాటాకు రాష్ట్ర మంత్రివర్గం నివాళి

- భౌతికకాయాన్ని సందర్శించిన చంద్రబాబు, లోకేష్

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటా మృతికి రాష్ట్ర మంత్రిమండలి సంతాపం తెలిపింది. సచివాలయంలో మంత్రిమండలి సమావేశం గురువారం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే టాటా మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళు లర్పించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రులు టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

విలువలతో కూడిన వ్యాపారంతో పెద్ద బ్రాండ్‌ను టాటా సృష్టించారని చంద్రబాబు కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా దానిని సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరని లోటు అని వ్యాఖ్యానించారు. నివాళులర్పించిన అనంతరం చంద్రబాబుతో పాటు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అక్కడి నుంచి హెలీకాప్టర్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో ముంబయి చేరుకున్నారు. టాటా భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన పారిశ్రామిక వేత్త : పినరయి విజయన్

దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. కేరళ అభివృద్ధికి ఆయన అందించిన మద్దతు ఎప్పటికీ గుర్తుండి పోతుందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు, టాటా గ్రూప్‌నకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. భారతదేశ పారిశ్రామిక రంగంలో నిజమైన టైటాన్ అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. దూరదృష్టితో టాటా గ్రూప్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా భారత వ్యాపార రంగంలో ప్రపంచ ప్రమాణాలను నెలకొల్పారని అన్నారు.

పారిశ్రామిక సంఘాల నివాళి

వ్యాపార సామ్రాజ్యానికి రతన్ టాటా రోల్ మోడల్ (మార్గదర్శి) అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) పేర్కొంది. రతన్ టాటా భారతదేశంపై చెరగని ముద్ర వేశారని ఫిక్కీ ప్రెసిడెంట్ అనీష్ షా పేర్కొన్నారు. రతన్ టాటా భారత పరిశ్రమక లెజెండ్ అని కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఛైర్మన్ సంజీవ్ పూరి పేర్కొన్నారు. ఆయన నుంచి తాము ఎన్నో నేర్చుకున్నామని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలోనూ రతన్ టాటా చెరగని ముద్ర వేశారన్నారు.

రైతుల తరహాలో రీ షెడ్యూల్ చేయండి

- రుణాలపై కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇటీవల వచ్చిన వరదల్లో పంట నష్టపోయిన కౌలు రైతులకు, రైతుల తరహాలో రుణాలు రీ షెడ్యూల్ చేయాలని ఎపి కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది. పంట నష్టపోయిన రైతులకు రెండేళ్లపాటు రుణాలను రీ షెడ్యూల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ నిర్ణయాన్ని కౌలు రైతుల సంఘం స్వాగతిస్తోందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో చెప్పారు. వాస్తవంగా తక్కువ సంఖ్యలోనే కౌలు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు పొందినందున వీరికి కూడా రుణాల రీ షెడ్యూల్‌లో అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు బ్యాంకుల నుంచి రుణాలు పొందని కౌలు రైతులను ఆదుకోవాలన్నారు.

సిసిఆర్ కార్డులు ఉండి రుణాలు పొందని వారిని, ఇ-క్రాప్‌లో నమోదై బ్యాంకు రుణాలు అందని కౌలు రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో రుణమాఫీ పొందని రైతులకు రూ.5 వేలు జమ చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం పంట నష్టపోయి రుణాలు రీ షెడ్యూల్ కాని కౌలు రైతులకు ఒక్కొక్కరికీ రూ.10 వేలు అందించాలని డిమాండ్ చేశారు. వాస్తవంగా వరదల్లో ఎక్కువ సంఖ్యలో నష్టపోయింది కౌలు రైతులేనని తెలిపారు. రుణాల రీ షెడ్యూల్ లో కౌలు రైతులకు మేలు జరగాలంటే సిసిఆర్ కార్డులు, ఇ-క్రాప్‌లో నమోదు కాకపోయినా గ్రామసభల్లో అర్జీలు స్వీకరించి అర్హులను ఎంపిక చేయాలని కోరారు. వీరికి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

క్రీడా రంగ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం : మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

క్రీడా రంగాన్ని ప్రగతిపథంలో నడపడానికి కలిసికట్టుగా పనిచేయాలని యువజన సర్వీసులు, క్రీడా శాఖమంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడా సంఘాలు ఒకే కుటుంబ సభ్యులని అన్నారు. బోగస్ సర్టిఫికెట్లను అరికట్టే బాధ్యత పూర్తిగా సంఘాలపైనే ఉందని చెప్పారు. మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఎపి క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో క్రీడా సంఘాలతో గురువారం సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అనుబంధంగా క్రీడలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. సంఘాలకు ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కార్యాచరణ ఉంటుందని తెలిపారు. క్రీడా పాలసీపై సంఘాలు ఇచ్చే సలహాలు, సూచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి శాప్‌కు రూ.10కోట్ల నిధులు తీసుకొస్తామన్నారు. చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులకు ఏం చేయాలనే అంశంపై క్షుణ్ణంగా చర్చించాలని అన్నారు. జాతీయ క్రీడలను రాష్ట్రంలో నిర్వహించాలనే ఆలోచనలో ముఖ్యమంత్రికి ఉందని, అందుకు కావాల్సిన కార్యాచరణలను రూపొందిస్తామని చెప్పారు.

లీజు ఒప్పంద పత్రాలను నివేదించండి

- జీఎంసీకి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి, అమరావతి

గుంటూరు సిటీలోని కొరిటెపాడు కూరగాయల మార్కెట్లో షాపుల్ని ఖాళీ చేయాలంటూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ (జీఎంసీ) ఇచ్చిన నోటీసులను సవాల్ చేసిన కేసులో హైకోర్టు స్పందించింది. జీఎంసీ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ చిరు వ్యాపారులు, చేతివృత్తుల వెల్ఫేర్ అసోసియేషన్, ఇతర వ్యాపారులు వేసిన పిటిషన్‌ను జస్టిస్ జస్టిస్ మండవ కిరణ్మయి గురువారం విచారించారు. కూరగాయల మార్కెట్లో షాపుల కేటాయింపునకు సంబంధించి అక్కడి చిరు వ్యాపారులతో కుదుర్చుకున్న లీజు ఒప్పందాన్ని కోర్టు ముందుంచాలని జీఎంసీని ఆదేశించారు. ఈ ఏడాది ప్రారంభంలోనే 25 ఏళ్ల లీజు ఒప్పందం ముగిసిందని చెబుతున్న వాటికి సంబంధించిన లీజు ఒప్పంద పత్రాలను సమర్పించాలన్నారు. తదుపరి విచారణను ఈ నెల 14కి వాయిదా వేశారు. షాపులను ఖాళీ చేయాలని గత నెల 26న నోటీసులను రద్దు చేయాలని, తుది ఉత్తర్వులు జారీ చేసేలోగా పిటిషనర్ల న్యాయవాది కోరారు. పిటిషనర్లు 2004 నుంచి కొరిటెపాడు లైబ్రరీ సెంటర్ రోడ్డు వెంబడి బంకుల్లో కూరగాయల అమ్మకాలు జరుపుతున్నారని, జీఎంసీకి పన్ను కూడా కడుతున్నామని, ఆ తర్వాత కూరగాయల మార్కెట్లో తమకు షాపులకు లీజుకు కేటాయిస్తే సొంత డబ్బుతో నిర్మించుకున్నామని వివరించారు. 2004%-%05 నుంచి జీఎంసీ ఒక్కో షాపుకు నెలకు రూ.2350 లీజు చెల్లించేలా అగ్రిమెంట్ జరిగిందన్నారు. కొంత సొమ్ము వసూలు చేసి షాపులను క్రమబద్ధీకరణ జీఎంసీ 2009%-%10లో తీర్మానం చేసిందన్నారు. పాతికేళ్లు పూర్తయినందున ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చిందని, వాస్తవానికి 25 ఏళ్లు పూర్తి కానప్పటికీ షాపులను ఖాళీ చేయాలని కోరడం అన్యాయమన్నారు. జిఎంసీ అధికారులు నోటీసులు చట్ట బద్ధంగానే ఉన్నాయని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. లీజు ఒప్పంద పత్రాల పరిశీలన నిమిత్తం విచారణ ఈ నెల 14కి వాయిదా పడింది.

అమరావతి మాస్టర్ ప్లానుకు అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

వెంకటపాలెం, కృష్ణాయపాలెం, నవులూరు, బేతపూడి, నిడమర్రు గ్రామాల పక్కగా వెళ్లి చినకాకానివద్ద జాతీయ రహదారిలో కలిసే విధంగా ప్రతిపాదించారు. విజయవాడ పశ్చిమదిశలో నిర్మించే జాతీయ రహదారికి మాస్టర్ ప్లానులో పేర్కొన్న ఎన్6 నెంబరు రోడ్డును కలిపారు. అంటే మాస్టర్‌ప్లానులో చూపించిన ఎన్6 ఆర్టిరియల్ రోడ్డును జాతీయ రహదారిగా మార్చారు. దీనిలో సీడ్ యాక్సెస్‌రోడ్డుతో పాటు వెంకటపాలెం చలివేంద్రం(పాత మంగళగిరి-తుళ్లూరురోడ్డు జంక్షన్)- నిడమర్రు సమీపంలో అతిపెద్ద జంక్షన్లు నిర్మించాలని నిర్ణయించారు. ఇక్కడ క్లోవ్‌గానీ, ట్రంపెట్ తరహాలో జంక్షన్లు వేయాలని, ఇది రాజధాని అమరావతి కనెక్టివిటీకి అత్యంత విలువైన కేంద్రంగా మారుతుందని అంచనా వేశారు. అయితే, ఆచరణ మాత్రం దానికి భిన్నంగా జరిగింది. జాతీయ రహదారుల విభాగం రూపొందించిన ప్లాను ప్రకారం పనులు పూర్తి చేశారు.

జంక్షన్లకు బదులు అండర్‌పాసులు

రెండోసారి రూపొందించిన ప్లాన్ ప్రకారం 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న అమరావతికి వెళ్లే జాతీయ రహదారికి మొత్తం 11 రోడ్లు అనుసంధానం కావాల్సి ఉంది. నాలుగు చోట్ల ఫీడర్ యాక్సెస్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం నిర్మించిన రోడ్డులో జంక్షన్ నిర్మాణానికి వీలుగా ఎక్కడా అవకాశం కల్పించలేదు. జంక్షన్లు నిర్మించాలనుకున్న సీడ్‌యాక్సెస్‌రోడ్డు, చలివేంద్రం, నిడమర్రు, చినకాకాని హాయ్‌ల్యాండ్ రోడ్డువద్ద అండర్‌పాస్ సదుపాయం కల్పించి రోడ్డును పూర్తి చేశారు. అలాగే 11 చోట్ల మేజర్ ఆర్టిరియల్ రోడ్లు కొత్త జాతీయ రహదారిని క్రాస్ చేస్తున్నా వాటికి ఎక్కడా కూడా అండర్‌పాస్‌లు అవకాశం కల్పించలేదు. అది తమ ప్లానులో లేదని, అమరావతి రాజధాని ప్లానుకు, జాతీయ రహదారుల విభాగం ప్లానుకు సంబంధం లేదని ఎన్‌హెచ్‌ఎఐ అధికారులు చెబుతున్నారు. ఆ మేరకే కాంట్రాక్టరు పనులు పూర్తిచేశారనీ తెలిపారు.

కొండవీటివాగు మాయం

వెంకటపాలెం చలివేంద్రం మధ్యలో కొండవీటివాగును జాతీయ రహదారి దాటుతుంది. అక్కడ తూములుగానీ, నీరు వెళ్లేందుకువీలుగా మార్గంగానీ ఏర్పాటు చేయాల్సి ఉండగా అటువంటి దేమీ చేయకుండా వాగును పూడ్చివేశారు. దీంతో అక్కడ కొండవీటివాగు మాయం అయింది. ఇటీవల వరదలు వచ్చిన సమయంలో నీటి ప్రవాహం నిలిచిపోయిందని వెంటనే తూములు ఏర్పాటు చేయాలని కోరగా అప్పటి కప్పుడు తూములు తెచ్చి ఒక వరుస ఏర్పాటు చేసి తాత్కాలికంగా నీటి ప్రవాహం కొనసాగేలా చూశారు.

ప్రస్తుతం రెండు వరుసల తూములు నిర్మించారు. అలాగే ప్రస్తుతం వెంకటపాలెం నుండి చలివేంద్రం వరకూ వెళ్లే రోడ్డును కూడా మూసేస్తున్నారు. అక్కడ ఫీడర్ ఏర్పాటు చేస్తున్నారు.

కేంద్రం అనుమతి తప్పనిసరి

మాస్టర్‌ప్లానులో పేర్కొన్న విధంగా ప్రస్తుత జాతీయ రహదారి నిర్మాణం లేకపోవడంతో జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలా, లేక అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలా అనేది పెద్ద సమస్యగా మారింది. ఈ రెండిటిలో ఏది చేయాలన్నా కేంద్రం అనుమతి తప్పనిసరి. పైగా ఖర్చుతోనూ కూడుకున్న వ్యవహారం. దీనిపై ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. రోడ్డు నిర్మాణం జరుగుతున్న సమయంలో దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పుడు సమస్య మరింత తీవ్రమైందని అమరావతి రైతులు చెబుతున్నారు. అలాగే ప్లాను రూపకల్పన, అమలుపై గతంలో ప్లాను రూపొందించిన సింగపూర్ కంపెనీతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.

ప్యాకేజీలు 'ఉక్కు' సమస్యకు పరిష్కారం కావు

- స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్యాకేజీల ద్వారా సొమ్మును కేటాయించడం విశాఖ ఉక్కు కర్మాగార సమస్యకు పరిష్కారం కాదని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1337వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సిఐటియు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్లాంట్ పరిరక్షణ, సొంత గనులు, వర్కింగ్ క్యాపిటల్ కేటాయింపునకు సంఘం ఆధ్వర్యాన వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టామని, రక్తదాన శిబిరాలు నిర్వహించామని గుర్తుచేశారు. కర్మాగార పరిరక్షణ విషయమై దశాబ్ద కాలంగా కార్మికుల్లో చైతన్యం తీసుకొస్తున్నామన్నారు. సంఘం సీనియర్ నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలతోనే ప్లాంట్‌కు నేడు గడ్డు పరిస్థితి ఎదురైందని విమర్శించారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల ప్లాంట్ నష్టాల వైపు వెళ్లిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపి కర్మాగార రక్షణకు చర్యలు తీసుకుని భావి తరాలకు స్టీల్‌ప్లాంట్‌ను అందించాలన్నారు. దీక్షల్లో సంఘం నాయకులు శ్రీనివాసరాజు, గంగాధర్, భానుమూర్తి, కెఆర్‌కె.రాజు, పుల్లారావు, దేముడు నాయుడు, బాలశౌరి, రాజు, వి.మురళి, మొహిద్దీన్, డిఎస్‌విఎస్.శ్రీనివాస్, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

విజయవాడలో రైల్వే లోకో పైలట్ హత్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో దక్షిణ మధ్య రైల్వే బెజవాడ డివిజన్ షంటింగ్ విభాగంలో పని చేస్తున్న లోకో పైలట్‌ను ఓ గుర్తు తెలియని వ్యక్తి దాడిచేసి హత్య చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం... లోకో పైలెట్ డి.ఎబినేజర్ తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో నైజాం గేటు సమీపం నుండి విధి నిర్వహణకు వెళ్తున్నారు. రైల్వే రోడ్ నెంబర్ 11లో ఆయనపై ఓ వ్యక్తి ఇనుప రాడ్డుతో అకస్మాత్తుగా దాడిచేసి తలపై బలంగా కొట్టాడు. దీంతో ఎబినేజర్ తీవ్ర గాయాలతో ట్రాక్‌పై పడిపోయారు. అనంతరం దాడిచేసిన వ్యక్తి అక్కడినుండి పరారయ్యాడు. దాడికి గల కారణాలు తెలియరాలేదు. అటుగా వస్తున్న మరో లోకో పైలట్ పృథ్వీరాజ్ గమనించి జిఆర్‌పి (రైల్వే) పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఆయనను ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ ఎబినేజర్ మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఐదు బృందాలను ఏర్పాటుచేసి విచారణ చేపట్టగా ఓ వ్యక్తిని గుర్తించినట్లు తెలిసింది.

గంజాయి బ్యాచ్ పనే?

గంజాయి బ్యాచ్ దాడిలోనే లోకో పైలట్ మరణించినట్లు పలువురు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ రైల్వేసేషన్ నైజాం గేటు ప్రాంతంలో బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని, పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పలువురు తెలిపారు.

లోకో పైలట్ల ఆందోళన

లోకో పైలట్ మృతి విషయం తెలిసిన వెంటనే దక్షిణ మధ్య రైల్వే లోకో పైలట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆందోళనకు దిగారు. తమకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో చాలాసార్లు దాడి చేశారని, రైల్వే అధికారులు పట్టించుకోవటం లేదని రైల్వే సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి త్రివేణి ఇస్త్రారం,** ఇంటి నెం.10-84-54, ఇందిర కాలనీ, అమరావతి పోస్ట్, చెంచుపేట, తెనాలి - 522201 మరియు **శ్రీమతి త్రివేణి ఇస్త్రారం,** భర్త : ఇస్త్రారం చిన్నదాస్, బ్లాక్ నెం.సి2, ఫ్లాట్ నెం.టి7, 3వ ఫ్లోర్, PMAY (U) -YSR జగనన్న నగర్, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి - 522201. **(అకౌంట్ నెం. 398700NT00000146)** వారు **తేదీ. 31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,85,201/-** (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఒక్క రూపాయలు మాత్రమే) + **తేదీ.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేదీ.06-04-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేదీ.08-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేదీ. 31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,85,201/-** (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఒక్క రూపాయలు మాత్రమే) + **తేదీ.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: తెనాలి (398700)** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/ హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సెక్యూరిటీల వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2742/2022, తేదీ.16.05.2022 మరియు ఎమ్ఒడి డాక్యుమెంట్ నెంబర్ 1047/2023, తేదీ.14.02.2023 ప్రకారం శ్రీమతి త్రివేణి ఇస్త్రారం, భర్త : ఇస్త్రారం చిన్న దాస్ గారి పేరున గల ఆస్తి : ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి, సర్వే నెం. 38/2A,38/2B,41/3B,42,43/2/43/3A,43/4,44/5A,44/5B, 44/6A, 47/4A1,47/5,47/7A2,48/1,48/2B, 48/2A1, 49/1,50/1A,50/2B,51,52/1A,52/1B,52/2A,52/2B AND 53/1B లోని మొత్తం ఎ.12.9 సెంట్ల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : బ్లాక్-బి10, **పడమర** : బ్లాక్ - సి1, **దక్షిణం** : 9.00 మీటర్ల వెడల్పు రోడ్డు.

ఈ హద్దులలో మొత్తం బ్లాక్ ఏరియా 574.32 చ॥గ॥ల మొత్తంలో 22.00 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు వాటా భూమి స్థలం మాత్రమే.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, తెనాలి, వైకుంటపురం గుడి ఎదురుగా, చినరావూరు, చినరావూరు గ్రామ PMAY (U) -YSR జగనన్న నగర్, సర్వే నెంబర్ 43/3ఎ మరియు 43/4 లోని పైన తెలిపిన ఆస్తిలోని బ్లాక్ నెం.సి2లో 3వ అంతస్తు నందు 430.0 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియాలోని దామాషా వాటాతో కలిపి)తో గల నివాస ఫ్లాట్ నెం.టి7 యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం** : బ్లాక్ నెం.బి10, **దక్షిణం** : సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.టి8, **తూర్పు** : సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.టి10, **పడమర** : సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.టి6.

తేదీ : 08-10-2024
ప్రదేశం : తెనాలి

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India
Relationship beyond banking
అరండల్‌పేట బ్రాంచి, డి.నెం.4-12-40, పి.యస్.కాంప్లెక్స్, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2271005

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.19,50,000/- ఇంఎండి రిజర్వు ధర యొక్క 10% అనగా : రూ.1,95,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 11-11-2024 న ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

[illegible]

తేదీ: 08-10-2024, ప్రదేశం: అరండల్‌పేట
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

జ్యోత్స్నకు కన్నీటి వీడ్కోలు

- మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత



జ్యోత్స్నకు నివాళులర్పిస్తున్న రాఘవులు, బేబి, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : రాజస్థాన్ రోడ్డు ప్రమాదంలో మరణించిన గుళ్లపల్లి జ్యోత్స్నకు ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సిపిఎం తదితర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, న్యాయవాదులు, పలువురు డాక్టర్ల అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర గురువారం జరిగింది. నగరంలోని కస్తూర్బాయిపేట సన్‌రైజ్ హాస్పిటల్ సమీపంలోని కడియాల వారి వీధిలో గల ఆమె స్వగృహం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర డాక్టర్ బి రామారావు రోడ్డు, పుష్పా హోటల్ సెంటర్, బెల్లపు శోభనాద్రి గ్రంథాలయం (రెడ్ సర్కిల్), గోపాల్‌రెడ్డి రోడ్డు, సివిల్ కోర్టుల మీదుగా మ్యూజియం రోడ్డు, డాక్టర్ క్షీరసాగరం రోడ్డు (హెల్ప్ హాస్పిటల్ రోడ్డు) మీదుగా గవర్నరుపేటలోని బాలోత్సవ్ భవన్‌కు చేరుకుంది. అంతిమయాత్ర కోర్టు భవన్ సముదాయంలోని బార్ అసోసియేషన్ హాలు వద్దకు చేరగానే జ్యోత్స్న భౌతికకాయంపై మాజీ రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర, సీనియర్ న్యాయవాదులు మన్మథరావు, కిలారు బెనర్జీ, వివి కృష్ణారెడ్డి, ఎపిపి దోనేపూడి సాంబశివరావు, పెద్దఎత్తున న్యాయవాదులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాలోత్సవ్ భవన్ వద్ద మాజీ ఎంపి, సిపిఎం పూర్వ కార్యదర్శి పి.మధు, ఎంబివికె బాధ్యులు పి మురళీకృష్ణ, బిఆర్.తులసీరావు, పిఎన్ఎం కళాకారులు తదితరులు ఆమె భౌతికకాయంపై పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోత్స్న ఔన్నత్యంపై కళాకారులు విప్లవగేయాన్ని ఆలపించారు. అంతిమయాత్ర వాహనంలో జ్యోత్స్న భర్త సుంకరరాజేంద్ర ప్రసాద్‌తోపాటు ఆమె కుమారులు, కోడళ్లు, ఇతర కుటుంబ సభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్.బాబూరావు, న్యాయవాది సప్పా రమేష్ ఉన్నారు. సుంకర రాజేంద్ర ప్రసాద్ వియ్యంకులు కోగంటి సత్యం, లంకా ప్రసాద్, జ్యోత్స్న సోదరులు డాక్టర్ జి.సురేంద్ర, జి.జితేంద్ర, పలువురు న్యాయవాదులు, సిపిఎం, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు అంతిమయాత్ర వెంట సాగారు. అనంతరం మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు భౌతికకాయం అప్పగించారు.

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎంఎ బేబి ఘన నివాళి

ముందుగా జ్యోత్స్న భౌతికకాయాన్ని ఆమె స్వగృహం వద్ద సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఎ బేబి, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గపూర్ తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పి.ప్రభాస్, పోతిన మహేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, కె ప్రభాకరరెడ్డి, వి.రాంభూపాల్, లోకనాథం, మూలం రమేష్, వి.ఉమామహేశ్వరరావు, బి తులసీదాస్, డి రమాదేవి, కె.సుబ్బరావమ్మ తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాథ్, కాట్రగడ్డ స్వరూపరాణి, కె శ్రీదేవి, ఆంద్రమాల్యాద్రి, ఎ.వి.నాగేశ్వరరావు, వై కేశవరావు, ఎం.హరిబాబు, జి రామన్న, ప్రసన్న, జి క్రాంతి, ఆర్.కొండలరావు, పారిశ్రామిక వేత్త చుక్కపల్లి అరుణ్‌కుమార్, డాక్టర్ చలసాని ప్రమోద్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనం కోసం క్యూ లైనులో వేచియున్న యాత్రికులు

దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం దుర్గాదేవిగా అమ్మవారిని అలంకరించారు. పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సుమారు 60 వేల మందికిపైగా అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అమ్మవారిని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ, టిడిపి నాయకులు బుద్దా వెంకన్న, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ప్రముఖ సినీ నిర్మాత ఎఎం.రత్నం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో తొమ్మిదో రోజు శుక్రవారం మహిశాసుర మర్ధనీదేవిగా దుర్గమ్మను అలంకరించనున్నారు.

పంటలను పరిశీలిస్తున్న బృందం

కృష్ణా, ఏలూరులో నీతి ఆయోగ్ బృందం పర్యటన

- ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలో రెండు రోజులపాటు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు నీతి ఆయోగ్ బృందం గురువారం గురువారం కృష్ణా, ఏలూరు జిల్లాలో పర్యటించింది. నీతి ఆయోగ్ (వ్యవసాయం) సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌చంద్ నేతృత్వంలో ఎనిమిది మందితో కూడిన ఈ బృందం తొలుత కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ శిక్షణ భవనంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయ కుమార్ బృంద సభ్యులకు "ఎపిసిఎన్ఎఫ్" గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకతి వ్యవసాయ ఆవశ్యకత, సార్వత్రిక సూత్రాలు, అమలు తీరు, లక్ష్యాలు, మోడల్స్ తదితర అంశాలను తెలియజేశారు. అనంతరం తొలుత ఏలూరు రూరల్ మండలం వెంకటాపురంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించింది. అదే గ్రామంలో తలారి జ్యోతి, నాగమణి, జయరాజు పొలాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న వరి కాంపాక్ట్ బ్లాకులను సందర్శించింది. 10 మంది రైతులు మూకుమ్మడిగా 16 ఎకరాల విస్తీర్ణంలో విత్తన దశ నుండి పంట నూర్పిడి వరకు ఎలాంటి రసాయనాలు వాడకుండా పంటలు పండించిన విధానాన్ని బృందం సభ్యులు పరిశీలించి రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అంతర పంటల ద్వారా వరి సాగులో ప్రకృతి వ్యవసాయ రైతులు ఎక్కువ ఆదాయం పొందుతున్నట్లు గమనించారు. అదే గ్రామంలో మహిళా సంఘాల ప్రతినిధులతో చర్చించారు. అనంతరం వట్లూరులోని టిటిడిసి భవనంలో రైతులతో ముచ్చటించారు. అక్కడే మిచౌంగ్ తుపాన్‌ను తట్టుకుని నిలబడ్డ ప్రకృతి వ్యవసాయ వరి పంట పొలాలతోపాటు, రసాయన పొలాల దుస్థితిని తెలుపుతూ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు.

'నారాయణ'లో శిక్షణ వద్దు

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు తాకట్టు పెట్టొద్దని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఏ అశోక్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థ ద్వారా నీట్, ఐఐటి శిక్షణ ఉచితంగా ఇస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు తెలియజేసిందని, ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరు, కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద ప్రక్రియ ప్రారంభించారని తెలిపారు. ప్రయివేటు సంస్థలతో కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే ఉచిత శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో బాగా చదువుతున్న విద్యార్థులకు ప్రవేశపరీక్ష పెట్టి అందులో ఎంపికైన విద్యార్థులకు మాత్రమే నారాయణ విద్యాసంస్థల్లో శిక్షణ ఇస్తే మిగిలినవారి పరిస్థితి ఏమిటని, ప్రభుత్వ సంస్థల్లో చదివే విద్యార్థులందరికీ అక్కడే ఐఐటి, నీట్ శిక్షణ ఇవ్వాలని కోరారు. పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ప్రేమ ఉంటే జిల్లాకు ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులున్నా.. కార్పొరేట్ విద్యాసంస్థ నారాయణకు శిక్షణ బాధ్యత ఇవ్వడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని లేదంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

ముస్లిం సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించండి

- ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహ్మద్ కలీం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన టిడిపి కూటమి ప్రభుత్వం మసీదులు, దర్గాలకు కూడా స్వయం ప్రతిపత్తి కల్పించాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహ్మద్ కలీం తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల జోక్యంతో ఇప్పటికే రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూల సంస్థగా మారిపోయిందన్నారు.

గత ఎనిమిదేళ్లుగా వక్ఫ్‌బోర్డు సిఇఒ ఒకరే ఉన్నారని, అర్హత లేని వ్యక్తి సిఇఒగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రూపు-1 కంటే తక్కువ స్థాయి అధికారులను నియమించడం వల్ల వక్ఫ్ బోర్డు పూర్తిగా నిర్వీర్యమైందని పేర్కొన్నారు.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలకు ఏ విధంగా స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందో అదే విధంగా మసీదులు, దర్గాలపై కూడా అధికార, రాజకీయ జోక్యాన్ని చెక్ పెట్టే విధంగా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు.. ప్రభుత్వ లక్ష్యం

గృహనిర్మాణ సంస్థ చైర్మన్ తాతయ్య బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బాధ్యతలు స్వీకరిస్తున్న తాతయ్య బాబు

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతాయ్య బాబు తెలిపారు. విజయవాడ ఆటోనగర్‌లోని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనీస సౌకర్యాలు లేని ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించారని తప్పుబట్టారు. రహదారులు, విద్యుత్, తాగునీరు అన్ని సౌకర్యాలతో తమ ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారది, హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సిఎం రమేష్, ఎమ్మెల్యేలు కెఎస్ఎన్ రాజు, బి సత్యనారాయణమూర్తి, వై వెంకట్రావు, గృహనిర్మాణ సంస్థ ఎండి కె రాజాబాబు తదితరులు తాతయ్యబాబును అభినందించారు.

మహాగౌరి అలంకారంలో భ్రమరాంబదేవి

- నేడు దేవాదాయశాఖ మంత్రి పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి - శ్రీశైలం

నంద్యాల జిల్లా శ్రీశైల క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం మహాగౌరి అలంకారంలో భ్రమరాంబదేవిని అలంకరించారు. నంది వాహనంపై భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని ఊరేగించారు. కోలాటలు, డప్పు వాయిద్యాలు, కళాకారుల విచిత్ర వేషధారణలు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం సిద్ధిదాయినిగా అమ్మవారిని అలంకరించనున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

కాటన్ మ్యూజియంను సందర్శిస్తున్న నర్సింగరావు తదితరులు

కాటన్ మ్యూజియానికి పూర్వవైభవం తీసుకురావాలి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని సర్ అర్థర్ కాటన్ మ్యూజియానికి పూర్వ వైభవం తీసుకురావాలి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ప్రభుత్వాన్ని కోరారు. కాటన్ మ్యూజియాన్ని సిఐటియు నాయకుల బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలను అన్నపూర్ణగా మార్చిన ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణం చరిత్రను వివరించే మ్యూజియం నేడు శిథిలావస్థలో ఉండటం బాధాకరంగా ఉందన్నారు. మ్యూజియం నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించి పర్యాటక ప్రాంతంగా, విజ్ఞాన స్థలంగా తీర్చిదిద్దలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ అధికారులు, నీటి పారుదల శాఖ సమన్వయంతో తక్షణమే ప్రణాళిక రూపొందించి ప్రజలందరికి మ్యూజియంను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి ప్రాజెక్టుల ప్రాధాన్యత, ఇంజనీరింగ్ ప్రతిభ వంటి విషయాలను రానున్న తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ బృందంలో సిఐటయు జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, బి.పవన్, కె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి మద్దతు ధర రూ.18 వేలు ప్రకటించాలి

- ఎపి కొబ్బరిరైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-పూసపాటిరేగ(విజయనగరం జిల్లా)

సదస్సులో అభివాదం చేస్తున్న కొబ్బరి రైతు సంఘాల నాయకులు

క్వింటా కొబ్బరికి కనీస మద్దతుధర రూ.18 వేలు ప్రకటించాలని ఎపి కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం గోవిందపురంలోని గీతా మందిర్ కల్యాణ మండపంలో గురువారం ఎపి కొబ్బరి రైతుల సంఘం (ఎపి రైతుసంఘం అనుబంధం) ఆధ్వర్యంలో కొబ్బరి రైతుల జిల్లా సదస్సు నిర్వహించారు. కొబ్బరి రైతు సంఘం నాయకులు ఎం ఎరకయ్యదొర అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో శ్రీనివాస్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి క్వింటా బంతి కొబ్బరికి రూ.12 వేలు, మిల్లింగ్ కొబ్బరికి రూ.11,160 గా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. పెరిగిన ఖర్చుల రీత్యా కొబ్బరికి ప్రకటిస్తున్న మద్దతు ధర.. రైతుకు ఏమాత్రమూ గిట్టుబాటు కాదని చెప్పారు. కనీస మద్దతు ధర క్వింటాకు రూ.18 వేలు ఉండాలని డిమాండ్ చేశారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఉద్దానం ప్రాంతంలో కొబ్బరిబోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసి రైతులకు సబ్సిడీ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. కొబ్బరి రైతుల సమస్యలపై ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుద్దరాజు రాంబాబు తీర్మానాలు ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదించారు. సదస్సులో కోయర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి మొంగం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వి జగన్నాథం, పైడితల్లమ్మ కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి పి అప్పడుదొర, సిఐటియు జిల్లా కార్యదర్శి బి సూర్యనారాయణ, రైతు సంఘం నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిసిఎస్‌కు రూ.11,909 కోట్ల లాభాలు

ముంబయి : దిగ్గజ ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) నికర లాభాలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 5 శాతం వృద్ధితో రూ.11,909 రకోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.11,342 కోట్ల లాభాలు ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రెండో మధ్యంతర డివిడెండ్ కింద రూ.10 చెల్లించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. అక్టోబర్ 18ని రికార్డ్ తేదీగా తీసుకోగా.. నవంబర్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన త్రైమాసికంలో కొత్తగా 5,726 మంది ఉద్యోగులను తీసుకుంది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,12,724కు చేరింది.

మార్కెట్లకు లాభాలు

ముంబయి : కొనుగోళ్ల మద్దతుతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 144 పాయింట్లు పెరిగి 81,611కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 16.50 పాయింట్ల లాభంతో 24,998 వద్ద ముగిసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ సూచీలు ప్రధాన మద్దతును అందించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ మున్ముందు వడ్డీ రేట్లను తగ్గించనుందన్న అంచనాల్లో ఆసియన్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ అయ్యాయి.

సెన్సెక్స్-30లో కొటాక్ మహీంద్రా బ్యాంక్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు టెక్ మహీంద్రా, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

రేతన్ టిఎంటి లాభాల్లో 233 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో బిఎస్ఇ ఎస్ఎంఇ వేదికలోని రేతన్ టిఎంటి లిమిటెడ్ నికర లాభాలు 233 శాతం పెరిగి రూ.2.27 కోట్లుగా నమోదయినట్లు తెలిపింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 52.77 శాతం తగ్గి రూ.4.94 కోట్లుగా చోటు చేసుకుందని పేర్కొంది. కంపెనీ వ్యయం 74.84 శాతం తగ్గి రూ.2.46 కోట్లుగా ఉందని తెలిపింది.

కృష్ణుడి అలంకారంలో శ్రీవారు

- సూర్య, చంద్రప్రభ వాహనంపై బద్రి నారాయణుడు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఏడోరోజు గురువారం ఉదయం సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణుడి అలంకారంలో, సాయంకాలం చంద్రప్రభ వాహనంపై కృష్ణుడి అలంకారంలో మాడవీధుల్లో శ్రీవారిని ఊరేగించారు. వాహనం ముందు భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు ఆకట్టుకున్నాయి. యాత్రికులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించారు. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్, చిన్నజీయర్, టిటిడి ఇఒ జె.శ్యామల రావు దంపతులు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు.

SRUSTI GREEN GROW NUTRIENTS Pvt. Ltd.
Room No. 71, S.M.W.A Chilli Market, Gooty Road, Anantapur, A.P. - 515001
CIN NO: U24290KA2016PTC094062, Mob: 95730 74044

NOTIFICATION

Green Grow Nutrients Pvt Ltd, here importing and introducing to the Famers, 100% Water Soluble Mixture of Fertilizer grades as per the specifications given: (1) NPK 19-11-11+3MgO, Total Nitrogen- 19.0%, Total Phosphate as P_2O_5-11.0%, Total Potash as K_2O-11.0%, Total Mg as MgO 3.0% (2) NPK 19-19-19, Total Nitrogen- 19.0%, Total Phosphate as P_2O_5-19.0%, Total Potash as K_2O-19.0%, (3) NPK 20-20-20, Total Nitrogen- 20.0%, Total Phosphate as P_2O_5-20.0%, Total Potash as K_2O-20.0%. (4) NPK 13-40-13, Total Nitrogen-13.0%, Total Phosphate as P_2O_5-40.0%, Total Potash as K_2O-13.0% (5) NPK 6-54-17, Total Nitrogen-6.0%, Total Phosphate as P_2O_5-54.0%, Total Potash as K_2O-17.0%, (6) NPKS 15-8-35-4.5, Total Nitrogen 15.0%, Total Phosphate as P_2O_5-8.0%, Total Potash as K_2O-35%, Total Sulphur as S 4.5% (7) NPK 28-28-0, Total Nitrogen 28.0%, Total Phosphate as P_2O_5-28.0%, Total Potash as K_2O-0%. (8) NPK 16-8-24, Total Nitrogen-16.0%, Total Phosphate as P_2O_5-8.0%, Total Potash as K_2O-24.0% (9) NPK 0-60-20, Total Nitrogen-0%, Total Phosphate as P_2O_5-60.0%, Total Potash as K_2O-20.0%, (10) NPK 15-15-30, Total Nitrogen-15.0%, Total Phosphate as P_2O_5-15.0%, Total Potash as K_2O-30.0% (11) NPK 0-37-37, Total Nitrogen-0%, Total Phosphate as P_2O_5-37.0%, Total Potash as K_2O-37.0%.

In above 11 grades, (A) Moisture per cent by weight max-0.5% (B) Total Chloride per cent by weight, max- 1.5% (C) Sodium as NaCl, per cent by weight, max-0.5% (D) Matter insoluble in water per cent by weight, max. 0.5% (E) Lead (as Pb) per cent by weight max, 0.003%, (F) Cadmium (as Cd) per cent by weight Max.0.0025 % (G) Arsenic (as as) per cent by weight 0.01 % Max. In Pursuance to the S. O. 2900 (E) dated 24th October 2015, issued by Department of Agriculture, cooperation and Farmers Welfare, Govt. of India.

E-mail: ks@greengrownutrients.com, Tel : 95730 74044,
website: www.greengrownutrients.com

బన్ని ఉత్సవానికి పోలీసు పహారా

అగ్గి దివిటీలు, ఇనుప రింగులు తొడిగిన కర్రలపై నిషేధం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

గతేడాది జరిగిన బన్ని ఉత్సవంలో కర్రలతో పాల్గొన్న ప్రజలు (ఫైల్)

కర్నూలు జిల్లా హొళగుంద మండలం దేవరగట్టులో ఈ నెల 12న జరిగే బన్ని ఉత్సవాల్లో రక్తం చిందకుండా ఆపేందుకు పోలీసులు ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు 800 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏడుగురు డిఎస్‌పిలు, 42 మంది సిఐలు, 54 మంది ఎస్ఐలు, 112 మంది ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 362 మంది కానిస్టేబుళ్లు, 50 మంది స్పెషల్‌పార్టీ పోలీసులు, మూడు ప్లటూన్ల ఎఆర్ పోలీసులు, 95 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు. 100 నైట్ విజన్ సిసి కెమెరాలు, 700 ఎల్ఈడి లైట్లు, ఐదు డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచనున్నారు. దేవరగట్టు పరిసర గ్రామాల్లో ప్రధాన రహదారుల్లోనే కాకుండా చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తులు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. అగ్గి దివిటీలు, ఇనుప రింగులు తొడిగిన కర్రలను నిషేధించారు. ఇప్పటికే 550 రింగులు తొడిగిన కర్రలను వందల సంఖ్యలో స్వాధీనం చేసుకున్నారు. దేవరగట్టు కొండ పరిసర ప్రాంతాలైన సులువాయి, మునానుగుంది, అరికెర, కొండపైకి వెళ్లే దారిలోని బిలేహాల్ వంటి పది చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. కొండ దగ్గరకు వాహనాలను అనుమతించడం లేదు. ఉత్సవమూర్తులను దక్కించుకోవడానికి వేలాది మంది కర్రలతో సమరానికి సై అంటూ రంగంలోకి దిగుతారు. ఒక గ్రూపు వారు విగ్రహాలను తీసుకెళ్తుంటే, మరో గ్రూపు వారు ఆపే ప్రయత్నం చేస్తారు. ఇలా రెండు గ్రూపుల మధ్య కర్రల సమరం నడుస్తుంది. అనంతరం విగ్రహాలను తిరిగి దేవరగట్టు మీద ఉంచడంతో ఉత్సవం పూర్తవుతుంది. గతేడాది 90 మందికి గాయాలయ్యాయి. ఈ ఏడాదైనా కర్రల సమరానికి తెర పడుతుందా లేదా అనేది వేచిచూడాలి.

వరద బాధితులకు ఉదారంగా సాయం

- విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడ వరద బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరద సమయంలో వైసిపి బ్యాచ్ ఒక్కరూ కూడా కనిపించలేదని, ఇప్పుడు ధర్నా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల మంది వరద బాధితులకు కూటమి ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రూ.600 కోట్లు జమచేసిందని చెప్పారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించామన్నారు. వైసిపికి ప్రతిపక్ష హోదా లేకుండా చేసినా ఇంకా అబద్ధాలు చెప్పడం మానలేదని విమర్శించారు.

క్యూ కడుతున్న కంపెనీలు..

రాష్ట్రానికి విదేశీ, స్వదేశీ కంపెనీలు క్యూ కడుతున్నాయని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ అన్నారు. మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖలో టిసిఎస్ యూనిట్‌ను నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. నాలుగు నెలల్లోనే రూ.60 వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చామన్నారు. 2014-19 మధ్య కాలంలో వచ్చిన పరిశ్రమలను జగన్ ప్రభుత్వం రాష్ట్రం నుంచి తరిమేసిందని ఆరోపించారు.

'బాటిల్' గరళం

మనం నిత్యావసర వస్తువు కన్నా మిన్నగా వినియోగించే నీళ్ల సీసా మన ఆరోగ్యాన్ని హరిస్తుందని, పర్యావరణానికి అనర్థం కలిగిస్తుందని తెలిస్తే కాళ్ల కింద భూమి ఒక్కసారిగా కంపించినట్లే ఉంటుంది. చిన్న పెద్ద, పిల్ల ముసలి అనునిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు మోసుకొచ్చిన పెను ఉత్పాతాన్ని విడమర్చి యావత్ ప్రపంచాన్నీ ఉలికిపాటుకు గురి చేసింది బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం. ప్రపంచ వ్యాప్తంగా నిమిషానికి పది లక్షల ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకం జరుగుతోందని స్టడీ రిపోర్టు వెల్లడించింది. ఇది వ్యాపార టర్నోవర్ సంబంధిత లెక్క. ఒక వాటర్ బాటిల్‌లో మూడు లక్షల వరకు మైక్రో ప్లాస్టిక్ కణాలు ఉంటాయన్న కఠోర వాస్తవం కలవరపాటుకు గురి చేస్తుంది. మైక్రో ప్లాస్టిక్ కణాలు అనేక వ్యాధులకు కారకాలని వైద్య శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. వాటర్ బాటిల్ నీటిలో అత్యంత ప్రమాదకరమైన మైక్రో ప్లాస్టిక్‌లు, బిపిఎ వంటి రసాయనాలు విడుదలవుతూ ఉంటాయి. వీటిలో 90 శాతం నానో ప్లాస్టిక్ కణాలే. ఇవి మనుషుల్లో పునరుత్పత్తి హార్మోన్లు, థైరాయిడ్ హార్మోన్లు, రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రక్తపోటు, గుండె, మధుమేహం, ఊబకాయంతో పాటు మానవ అవయవాలపై దాడి చేస్తాయి. అనాదిగా పంచ భూతాల్లో ఒకటిగా, ప్రాణాధారంగా భావించే నీరే గరళం కావడం ఆందోళన కలిగించే విషయం.

ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పర్యావరణానికి, జీవకోటికి కలిగించే ఆపద అంతా ఇంతా కాదని బ్రిటీష్ మెడికల్ జర్నల్ పేర్కొంది. అమ్మకం జరుగుతున్న బాటిళ్లల్లో కేవలం 30 శాతమే రీసైక్లింగ్ అవుతుండగా, మిగతా 70 శాతం బాటిళ్లు భూమిలో, నీటిలో, ప్రకృతిలో కలిసి పోతున్నాయి. ప్లాస్టిక్ కణం నశించడానికి ఏళ్ల సంవత్సరాలు పడుతుందన్నది శాస్త్రవేత్తల హెచ్చరిక. ఈ లెక్కన వాటర్ బాటిళ్లు పర్యావరణానికి కలిగించే నష్టం ఊహించడానికి భయమేస్తుంది. మరో భయంకర నిజమేంటంటే ప్లాస్టిక్ బాటిల్స్ 600 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తున్నాయి. భూమి మీద కార్బన్ డయాక్సైడ్ మోతాదు ఎక్కువైతే మనుషులు, జీవరాశి బతకగలుగుతుందా? ప్రపంచ వ్యాప్తంగా నీటి సంరక్షణ మీద చర్చ జరుగుతోంది. నీటిని కాపాడుకోకపోతే భవిష్యత్తు ఉండదని ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక వాటర్ బాటిల్‌ను నింపడానికి 1.39 లీటర్లు వృథా అవుతున్నాయన్న నిజం నీటి సంరక్షణ యజ్ఞానికి గండి కొడుతుంది. సముద్ర కాలుష్యానికి మొదటి కారణం ప్లాస్టిక్ వ్యర్థాలు కాగా రెండవ కారణం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్. దీన్నిబట్టి వాటి ప్రమాదం తెలుస్తూనే ఉంది.

ప్రజలకు రక్షిత తాగునీటిని ప్రభుత్వాలు అందించకపోవడం వల్లనే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పుట్టుకొచ్చాయని బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం కుండబద్దలు కొట్టింది. కుళాయి నీళ్లపై నమ్మకం లేకనే విరివిగా వాటర్ బాటిళ్లు వాడుతున్నారనీ తెలిపింది. పెట్టుబడిదారీ వ్యవస్థ, నయా-ఉదారవాద విధానాలు ప్రతిదాన్నీ మార్కెట్ చేస్తాయి. అపరిమిత లాభాలు, విచ్చలవిడి దోపిడీయే వాటి లక్ష్యం. ఆ వ్యవస్థను, విధానాలను పుణికిపుచ్చుకున్న పాలకులు తమ ప్రజలకు రక్షిత తాగునీటిని ఎందుకు అందిస్తారు? భారత్ వంటి పేద దేశంలో నీటిని అనివార్యంగా కొనుక్కోవాల్సిన అగత్యాన్ని సృష్టించారు. ఆ పూర్వరంగంలోనే కార్పొరేట్ కంపెనీల నీటి వ్యాపారం దేశాంతరాలు దాటుకొని దేదీప్యమానంగా వెలిగిపోతోంది. నీటి మార్కెట్‌లో బహుళజాతి సంస్థలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ సంస్థలకు ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పర్చి అన్ని విధాలా తోడ్పాటునిస్తున్నాయి. రైతులకు సాగునీరు ఇవ్వకపోయినా కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రిజర్వాయర్లు, కాల్వల నుంచి నీటిని సరఫరా చేస్తున్నాయి. పలు అంటు వ్యాధులకు, కిడ్నీ రోగాలకు, క్యాన్సర్లకు నీటి కాలుష్యం కూడా ఒక కారణం. రక్షిత తాగునీటిని ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తే ప్రజల ఆరోగ్యానికి అదే పెద్ద ఉపకారం. పర్యావరణ కాలుష్యాన్ని, వాతావరణ మార్పులను, భూతాపాన్ని కొంతైనా తగ్గించేందుకు పరిష్కారం అదే. వాతావరణ మార్పులపై గొంతు చించుకునే పెట్టుబడిదారి దేశాలు ప్రజల రక్షిత తాగునీటిపై, కాలుష్య నివారణపై దృష్టి సారించాల్సిన అనివార్యతను బ్రిటీష్ మెడికల్ జర్నల్ చాటుతోంది.

మంచి మాట



పత్రికల వెనకనున్న డబ్బుకు సోషలిజం అంటే పడదు. వాళ్లిచ్చే డబ్బుతో బతికే సంపాదకులు డబ్బు కోసమే పని చేస్తారు. సోషలిజాన్ని, సోషలిస్టుల ప్రభావాన్ని నీరుగార్చే ఏపని చెయ్యడానికైనా సిద్ధపడతారు.

- హెలెన్ కెల్లర్,
అంధ, బధిర అమెరికన్ రచయిత్రి, ఉద్యమకర్త.

రెండు ఎన్నికలు, రెండు ఫలితాలు!



> **బిజెపి కేంద్రంలో మెజార్టీ తెచ్చుకోవడంలో ఎదురుదెబ్బ తిన్నప్పటికీ...హిందుత్వ కూటమి ఓట్లను కూడగట్టడంలో దాని బలాన్ని ఎంతమాత్రం తక్కువ అంచనా వేయడానికి లేదని లోక్‌సభ ఎన్నికల తర్వాత సిపిఎం హెచ్చరించింది. బిజెపి, ఆరెస్సెస్ భావజాలంపైన, రాజకీయాల పైన నిరంతరాయంగా పోరాటం సాగించేలా వామపక్ష, లౌకిక, ప్రజాస్వామిక శక్తుల సంకల్పాన్ని హర్యానా ఎన్నికల ఫలితాలు మరింత దృఢతరం చేయాలి.**

జమ్ము కాశ్మీర్ శాసనసభ ఎన్నికల ఫలితాలకు గొప్ప ప్రాధాన్యత వుంది. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకత్వంలోని కూటమి 90 స్థానాలలో 49 గెలుచుకోవడం మోడీ ప్రభుత్వంపైన, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి దాని ప్రత్యేక ప్రతిపత్తిని లేకుండా చేసిన దాని నిరంకుశ చర్యల పైన పెద్ద విజయం. తమ తరపున బినామీ శక్తులను రంగంలోకి దించి వేర్పాటువాద శక్తులను ప్రోత్సహించి ఓట్లను చీల్చాలనే బిజెపి ఎత్తులను కూడా కాశ్మీర్ లోయలో ప్రజలు వమ్ము చేశారు. లోయలో బిజెపికి 2.2 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయంటే కాశ్మీర్ ప్రజల అస్తిత్వాన్ని నాశనం చేసేందుకు హిందుత్వ శక్తులు ఆడిన నాటకాన్ని వమ్ము చేశారని అర్థం. అదే సమయంలో జమ్మూలో బిజెపి (గతం కంటే మూడు అదనంగా తెచ్చుకుని) 29 స్థానాలతో విజయం సాధించడం, కాంగ్రెస్ కేవలం ఒక సీటు మాత్రమే తెచ్చుకోవడం చూస్తే జమ్ము కాశ్మీర్ లోయ మధ్య మతపరమైన విభజన మరింత తీవ్రమైందని తెలుస్తుంది. కొత్త ప్రభుత్వం జమ్మూ ప్రాంత ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించడం, చోటు కల్పించడం ఎలాగన్నది పెద్ద సవాలుగానే ఎదుర్కొనవలసి వుంటుంది.

ఒమర్ అబ్దుల్లాకు సవాళ్లు

ఒమర్ అబ్దుల్లా నాయకత్వంలో ఏర్పడే నూతన ప్రభుత్వం తీవ్ర అవరోధాల మధ్య పని చేయవలసి వుంటుంది. ఇది ఒక కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వంగా శాసనసభగా పనిచేయాల్సి వుంటుంది. జమ్ము కాశ్మీర్ గవర్నర్ విస్తారమైన అధికారాలు చలాయించబోతున్నారు. జమ్ము కాశ్మీర్ పునర్విభజన చట్టం నిబంధనలకు సవరణలు చేయడం ద్వారా ఈ అధికారాలను మరింత బలోపేతం చేశారు. కాశ్మీర్ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం లాంటి పరిస్థితినే ఎదుర్కొనవలసి వస్తుంది. జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని వెంటనే పునరుద్ధరించుకునే పోరాట క్రమంలో ప్రభుత్వ ఏర్పాటు మొదటి మెట్టుగా చూడాల్సి వుంటుంది. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రం పెత్తనం చేసే విధానాన్ని అడ్డుకోవాలంటే పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరణ వల్ల మాత్రమే బాట ఏర్పడుతుంది.

హర్యానాలో ఊహించని ఫలితాలు

హర్యానాలో బిజెపి విజయం ఊహించనిదే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మొగ్గు వుందనే అభిప్రాయం విస్తారంగా వుండింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ ఆ పార్టీనే విజయం సాధిస్తుందని చెప్పాయి. కానీ తీరా చూస్తే కాంగ్రెస్ కేవలం 37 మాత్రమే తెచ్చుకోగా బిజెపి 48 స్థానాలతో విజయం సాధించింది. బిజెపికి 39.9 ఓట్ల శాతం రాగా కాంగ్రెస్ 39.3 ఓట్ల శాతం వచ్చింది. అంటే తేడా కేవలం 0.6 శాతం మాత్రమే వుంది. ఆప్‌కు 1.8 శాతం ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో చూస్తే కాంగ్రెస్ ఆప్, సమాజ్‌వాది పార్టీలతో సీట్ల సర్దుబాటు కుదుర్చుకోలేకపోయిన ప్రభావం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. బిజెపి జాట్ యేతర కులాల కూటమి మద్దతు కూడగట్టడంలో ఫలప్రదమైనట్టు కనిపిస్తుంది. భూపేందర్ సింగ్ హుడా నాయకత్వం కారణంగా కాంగ్రెస్ జాట్ యేతర కులాలను ఆకట్టుకునేలా విశాలంగా ఆకర్షించలేక పోయింది. ముఠా తగాదాలు, అనైక్యత కూడా కాంగ్రెస్ దెబ్బ తినడానికి కారణమైంది. బిజెపి, ఆరెస్సెస్‌లు మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని ఓ క్రమపద్ధతిలో సాగించిన మతపరమైన ప్రచారం కూడా ఇందుకు కారణమైందనే విషయం అంతగా గమనంలోకి రావడం లేదు. ఈ ప్రచారాలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ దాదాపుగా విఫలమైంది. హర్యానాలో బిజెపి విజయం హిందుత్వ శక్తులకు మరింతగా కొమ్ములు తెస్తుందనడంలో సందేహం లేదు.

మరింత దృఢంగా ముందుకు...

బిజెపి కేంద్రంలో మెజార్టీ తెచ్చుకోవడంలో ఎదురుదెబ్బ తిన్నప్పటికీ...హిందుత్వ కూటమి ఓట్లను కూడగట్టడంలో దాని బలాన్ని ఎంతమాత్రం తక్కువ అంచనా వేయడానికి లేదని లోక్‌సభ ఎన్నికల తర్వాత సిపిఎం హెచ్చరించింది. బిజెపి, ఆరెస్సెస్ భావజాలం పైన, రాజకీయాల పైన నిరంతరాయంగా పోరాటం సాగించేలా వామపక్ష, లౌకిక, ప్రజాస్వామిక శక్తుల సంకల్పాన్ని హర్యానా ఎన్నికల ఫలితాలు మరింత దృఢతరం చేయాలి.

(అక్టోబరు 9 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సహ చట్టం..ఎవరికీ పట్టని చుట్టం..

సందర్భం

అక్టోబర్ 12 సమాచార హక్కు దినోత్సవం

సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా భారత పౌరసత్వం వున్న వారు నిర్ణీత రుసుము చెల్లించి అవసరమైన సమాచారాన్ని కోరవచ్చు. అయితే, దరఖాస్తు దారులకు సమాచారం ఇచ్చే విషయంలో చాలా మంది అధికారులు తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. కొంతమంది కలెక్టర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు సైతం తాము చట్టానికి అతీతులం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దరఖాస్తులను కింది స్థాయి అధికారులకు పంపించి చేతులు దులుపుకొంటున్నారు. ఆయా సమాచారం దరఖాస్తుదారులకు అందిందా లేదా అన్న విషయాన్నీ పట్టించుకోవడం లేదు. చట్టం అమలు తీరుపై సమీక్షలూ నిర్వహించడం లేదు.

తీర్పులు పెడచెవిన...

అడిగిన సమాచారాన్ని సహ చట్టం సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల వ్యవధిలో అందించాలి. ఈ నిబంధనను అవకాశంగా తీసుకొని చాలామంది అధికారులు ఒక్క రోజులో ఇవ్వగలిగే సమాచారాన్ని కూడా 29 రోజుల తరవాత ఇచ్చేందుకు యత్నిస్తున్నారు. అది దరఖాస్తుదారుడికి అందేప్పటికి నిర్ణీత గడువూ దాటిపోతోంది. మరో వైపు, అసంపూర్ణ సమాచారాన్ని ఇవ్వడం, అప్పిలేట్ అథారిటీ చిరునామా ఇవ్వకపోవడం, అప్పీలుకు వ్యవధిని తెలపకపోవడం వంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. సహ చట్టం నిబంధనలను, కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషనర్ల సూచనలను, వివరణలను, న్యాయస్థానాల తీర్పులను సైతం చాలామంది అధికారులు ఖాతరు చేయడం లేదు. సరైన కారణం లేకుండానే, కేవలం విచారణ జరుగుతోందన్న సాకుతో చాలా కేసుల్లో సమాచారాన్ని నిరాకరిస్తున్నారు. సెక్షన్ 6(3) ప్రకారం ఇతర శాఖలకు చెందిన సమాచారం గురించి అందిన దరఖాస్తును అయిదు రోజుల్లోగా సంబంధిత విభాగానికి బదిలీ చేసి, ఆ విషయాన్ని దరఖాస్తుదారుడికి తెలియజేయాలి. కానీ, కొందరు అధికారులు గడువుదాటిన చాలా రోజులకుగాని దరఖాస్తును బదిలీ చేయడం లేదు. దరఖాస్తుదారులకూ సకాలంలో తెలపడంలేదు. అంతేకాదు-ఉద్యోగుల సర్వీసు రిజిస్టర్ల నకళ్లు, వార్షిక ఆస్తి నివేదికలు, దస్త్రాల నిర్వహణకు సంబంధించిన కీలకమైన ఫైల్ నోటింగులు వంటివన్నీ దరఖాస్తుదారులకు అందించాలని ఎన్నో ఆదేశాలు, న్యాయస్థానాల తీర్పులు ఉన్నాయి. కాని అధికారులు వాటిని పెడచెవిన పెడుతూ వారిని ముప్పుతిప్పలు పెడుతున్నారు. కొన్నిసార్లు మొదటి దరఖాస్తుకు సమాచారం ఇవ్వకుండా, అప్పీలుకు వెళ్ళిన తరవాతే స్పందిస్తుండటంతో దరఖాస్తుదారులకు ఖర్చు, కాలయాపన తప్పడం లేదు.

సహ చట్టం ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థలకే వర్తిస్తుందనడంతో...ప్రైవేటు విద్య, వైద్య, మత సంస్థల్లో అక్రమాలు, అవినీతి తాండవిస్తున్నా సమాచారం బయటికి పొక్కడం లేదు. సెక్షన్ (8)(1)(జె) లోని ప్రజాప్రయోజనం అనే నిబంధనను ఆసరాగా చేసుకొని చాలామంది అధికారులు దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. దొంగ డిగ్రీలతో ఉద్యోగాలు పొందిన విషయంలో సర్టిఫికెట్ల గురించి, అక్రమాస్తుల విషయంలో వార్షిక ఆదాయ నివేదికల వివరాలు కోరే అవకాశమున్నా, సరైన కారణాలు చూపకుండానే కొందరు అధికారులు తోసిపుచ్చుతున్నారు. ఇది ముమ్మాటికీ చట్ట విరుద్ధమే. జరిమానాలతో మార్పు చట్టం, దాని ప్రయోజనాలపై ప్రజలు, అధికారులకు సరైన అవగాహన కలిగించాలి. మొదటి దరఖాస్తుకే సరైన సమాచారాన్ని సమగ్ర రీతిలో నిర్దిష్ట గడువులోగా అందించని ప్రజా సమాచార అధికారులపై జరిమానాలు విధించాలి. అవసరమైతే సెక్షన్ 20(2) ప్రకారం శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. మొదటి అప్పిలేట్ అధికారి విషయం లోనూ సకాలంలో సరైన సమాచారం ఇవ్వకపోతే జరిమానా విధించాలి. రెండో అప్పిలేట్ అధికారి అయిన రాష్ట్ర సమాచార కమిషన్‌కు దరఖాస్తుల పరిష్కరణలో గడువు నిర్ణయించాలి. సమాచారం ఇవ్వడంలో విఫలమైన ప్రజా సమాచార అధికారి స్థాయిలో జరిమానా విధించడం లేదు. గడువు లోగా కోరిన సమాచారం అందించకపోయినా, అరకొర వివరాలు ఇచ్చినా రోజుకు రూ.250 చొప్పున (గరిష్ఠంగా రూ.25,000) జరిమానా అనేది అరుదుగా, అది కూడా కొన్ని కేసుల్లో రెండో అప్పిలేట్ అధికారి (సమాచార కమిషనర్) దగ్గరకు విషయం వెళ్ళిన తరువాత విధిస్తున్నారు. ప్రజా సమాచార అధికారి వైఫల్యానికి జరిమానాలు విధించడం లేదు.

నీరుగారుతున్న నిబంధనలు

ఇచ్చిన సమాచారంతో సంతృప్తి చెందకపోతే, అప్పీలు చేసుకోవాల్సిన అధికారుల పూర్తి చిరునామా, కాల వ్యవధి వంటి వివరాలూ అందించాలి. చాలా మంది అధికారులు ఈ నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు. ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అధికారి సకాలంలో లేదా సరైన సమాచారం ఇవ్వనప్పుడు లేదా తప్పుడు సమాచారం ఇచ్చినప్పుడు రెండో అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు చేయడం, విచారణకు పిలిస్తే హాజరుకావడం దరఖాస్తుదారులకు వ్యయ ప్రయాసలతో కూడిన పని. దీనివల్ల చాలామంది వ్యాజ్య విచారణలకు హాజరు కాలేకపోతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ప్రభుత్వ ఖర్చుతో హాజరవుతారు. గడువు ముగిసిన తరవాత జరిగే ఆలస్యానికి జరిమానా విధించాలనే నిబంధన సైతం సక్రమంగా అమలు జరగడం లేదు. అయిదు శాతం కేసుల్లోనూ బాధ్యులైన అధికారులకు జరిమానాలు విధించిన దాఖలాలు ఉండటం లేదు. రెండో అప్పిలేట్ అధికారి నుంచి కూడా కోరిన సమాచారం అందకపోతే హైకోర్టులో రిట్ వేయాలి. దరఖాస్తుదారులు ఖర్చుకు వెనకాడి హైకోర్టుకు వెళ్ళడంలేదు.

చట్టం వైఫల్యానికి ప్రధాన కారణాల్లో ఇదీ కీలకమే. ప్రజా సమాచార అధికారి వైఫల్యానికి మొదటి అప్పిలేట్ అధికారే జరిమానా విధించేలా నిబంధనలు తీసుకురావాలి. మొదటి, రెండో అప్పీళ్ల విషయంలో విచారణకు హాజరయ్యే దరఖాస్తుదారులకు భత్యాలను చెల్లించాలి. ఆ మొత్తాన్ని బాధ్యులైన అధికారుల జీతాల నుంచి మినహాయించేలా చట్టాన్ని సవరించాలి. దీంతో చాలా దరఖాస్తులు ప్రాథమిక స్థాయిలోనే పరిష్కారమవుతాయి. సహ చట్టం అమలులో సమర్థులైన అధికారులను పురస్కారాలతో సత్కరించాలి. ఇలాంటి కనీస చర్యలు తీసుకుంటేనే చట్టం ఫలాలు సామాన్యులకు దక్కుతాయి. పాలనలో పారదర్శకత సాధ్యమవుతుంది. లేని పక్షంలో సమాచార హక్కు చట్టం నిర్వీర్యమైపోతుంది.

- జలీల్ ఖాన్, సెల్ : 9966651800

అత్యాచార సమర్థనా సంస్కృతికి మూలం తృణమూల్



> **ఢిల్లీలో నిర్భయ కేసు తర్వాత ఏర్పాటైన వర్మ కమిషన్ చట్టంలో మార్పులతో పాటు కొన్ని సిఫార్సులు చేసింది. వాటిలో కొన్ని అమలులోకి వచ్చాయి. దీనిపై మనకు స్పష్టత ఉండాలి. కేవలం లోపం, బలహీనత వల్లే ఆర్.జి.కర్ నేరం జరిగిందనుకోలేం. అయినా ముఖ్యమంత్రి ఆదారా బాదరాగా ఒక చట్టాన్ని తెస్తూ సరికొత్త నాటకం ఆడారు. ఇది మళ్లించేందుకు అనుసరించిన ఎత్తుగడ. ప్రతిపాదిత చట్టం లోపభూయిష్టమైనది. వాస్తవానికి ఇది, వర్మ కమిషన్ సిఫార్సులకు భిన్నంగా వుంది. ఇలాంటి చర్యలు అత్యాచారానికి, హత్యకు గురైన బాధితురాలికి న్యాయం జరగడానికి ఏ రకంగానూ సహాయపడవు. ప్రభుత్వం, పాలనా యంత్రాంగం తమ జవాబుదారీతనాన్ని అంగీకరించేలా ఒత్తిడి తేవాలి.**

బృందాకరత్

ఆర్.జి.కర్ కేసులో బాధితురాలి కొత్త పేరు తిలోత్తమ. ఆమె ఎదుర్కొన్న ఆటవిక అకృత్యంపై వెల్లువెత్తిన నిరసనల గర్భంలోంచి ఈ కొత్త పేరు పుట్టుకొచ్చింది. ఆ పేరుకు తగ్గట్టుగానే అక్కడి వారందరి లోకెల్లా అత్యుత్తమరాలు. ఈ కేసులో హత్యాచార బాధితురాలికి న్యాయం జరగాలని కోరుతూ చేసిన సంఘీభావ పోరాటాలు ఒక్క బెంగాల్‌ను మాత్రమే కాక దేశాన్నే కదిలించివేశాయి. అనేక ప్రాంతాలలో పౌర సమాజం వీధుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్ల సంఘం, వైద్యుల ఉమ్మడి వేదిక ఈ పోరాటానికి అగ్రభాగాన నిలిచాయి. వామపక్ష ప్రజా సంఘాలు న్యాయం కోసం నిరంతరం శాంతియుతంగా తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయి. వామపక్షానికి ఉన్న బలమైన మద్దతు వల్ల నిరసన స్వరాలు పట్టణాలు మొదలుకొని రాష్ట్ర వ్యాప్తంగా మారు మూల పల్లెల దాకా ప్రతిధ్వనించాయి. సంఘీభావంగా జనం వేలాదిగా తరలి వచ్చారు. వాస్తవానికి నిరసనల స్వరాలు రోజురోజుకు మరింత శక్తివంతంగా వినిపిస్తున్నాయి. నిరసనలను చాలా ప్రమాదకరమైనవిగా చిత్రించిన టిఎంసి ప్రభుత్వం వెనక్కి తగ్గి, కొన్ని డిమాండ్లను అంగీకరించాల్సి వచ్చింది. పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతోంది.

వాస్తవానికి, భారతదేశంలో లైంగిక దాడులు, లింగ, కుల ఆధారిత అనాగరిక చర్యల మూలాలు పుట్టుక నుండి మరణం వరకు స్త్రీ, పురుషుల మధ్య ఉన్న అసమానతల్లోనే ఉన్నాయి.

అత్యాచారాల్ని సమర్థించే సంస్కృతులు

లైంగిక హింసను సమర్థించడం లేక అల్పమైన విషయంగా భావించడం లేదా బుకాయించడాన్ని అత్యాచారాన్ని సమర్థించే సంస్కృతులు అంటాం. అత్యాచార బాధితురాలికి న్యాయం నిరాకరించే వాతావరణాన్ని సృష్టించడమే ఈ అత్యాచారాల సంస్కృతి అసలు ఉద్దేశం. మీడియాను వినియోగించడంతో పాటు అనేక సాధనాల ద్వారా ఈ సంస్కృతులు న్యాయ ప్రక్రియలకు విఘాతం కలిగిస్తాయి. లైంగిక హింసకు పాల్పడిన నేరస్తుడ్ని నిందించడానికి బదులుగా లైంగిక హింసను ఎదుర్కొంటున్న మహిళను బాధ్యురాలిగా చిత్రించేందుకు ప్రయత్నిస్తాయి. భారతదేశంలో నేరస్తుని లేదా బాధితురాలి కుల, మతాల గుర్తింపుకు అనుసంధానం చేయబడిన అదనపు అత్యాచార సంస్కృతుల కోణాలున్నాయి. ఇప్పటికే భారతీయ సమాజంలో ఉనికిలో ఉన్న నిచ్చెనమెట్ల లాంటి అమానుషమైన కుల వ్యవస్థ, మహిళలకు వ్యతిరేకంగా ఉన్న మనువాద భావజాలాలు, సంస్కృతులు ఇలాంటి అత్యాచార సంస్కృతులకు మరింత ఊతమిస్తున్నాయి. ముస్లిం మహిళల్ని లక్ష్యంగా చేసుకున్న మతోన్మాద అధిక సంఖ్యాక ఆధిపత్యవాదం (కమ్యూనల్ మెజారిటేరియ నిజం), అన్ని వర్గాల మహిళలు ముఖ్యంగా దళిత మహిళలపై ప్రభావం చూపే మనువాద ఆధిపత్య భావజాలాలు మహిళలపై హింసను సమర్థిస్తాయి. బిజెపి పాలనలో ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థల అండతో బిజెపి-ఆరెస్సెస్ ఇటువంటి ఆవరణ వ్యవస్థను (ఎకో సిస్టం) ప్రోత్సహిస్తుంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో, హింసకు పాల్పడిన నేరస్తుల్ని, వారి కుల, మతాల గుర్తింపు ఆధారంగా రక్షించేందుకు ప్రభుత్వ అధికారాన్ని వినియోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇది న్యాయ నిబంధన కాదు, న్యాయ చట్రం కూడా కాదు. కానీ, ఎవరు శిక్షను అనుభవించాలి, ఎవరు స్వేచ్ఛగా తిరగాలి అనేది నిర్ణయించేది నేరస్తుని లేక బాధితురాలి కుల, మతాల గుర్తింపు మాత్రమే. ఇలాంటి కేసుల్లో కులం, జాతికి నేరాలను అనుసంధానం చేసే అవకాశాన్ని అత్యాచార సమర్థన సంస్కృతులు కల్పిస్తాయి.

ఆర్.జి.కర్ కేసులో వ్యవస్థాగత సమస్యలు

బెంగాల్‌లో ఈ దారుణ అకృత్యం తృణమూల్ కాంగ్రెస్ పాలనలో జరిగింది. ప్రభుత్వం, పౌర వాలంటీర్లుగా పిలువబడే వారి నియామక విధానం, ప్రిన్సిపాల్‌ను రక్షించడంలో ప్రభుత్వ, ఆరోగ్య శాఖామంత్రి పాత్ర, ఈ కేసు లేకుండా చేసే ప్రయత్నంలో ప్రిన్సిపాల్, పోలీసుల పాత్ర, పాలనా వ్యవహారంలో యథేచ్ఛగా అవినీతి, భయంకర నేర చరితులకు-అవినీతిలో భాగస్వాములైన వారికి మధ్య సంబంధాలు, ఆసుపత్రి సెమినార్ గదితో పాటు అన్ని గదుల్లోకి పౌర వాలంటీర్ ప్రవేశానికి అవకాశం కల్పించిన బంధానికి సంబంధించిన ప్రశ్నలు, ఆసుపత్రిలో వైద్యాధికారులు, శ్రామిక మహిళల రక్షణలో లోపం లాంటివి ప్రధానమైన అంశాలుగా ఉన్నాయి. అయితే ఒక వ్యక్తి చేసిన నేరానికి మించిన సమస్యలివి. ప్రభుత్వం, పోలీస్, ప్రభుత్వ విధానాలతో ఈ కేసు ముడివడి ఉంది కాబట్టి ఇది వ్యవస్థాగత సమస్యే.

అత్యాచార సంస్కృతుల విస్తరణ

ఒక మహిళా ఎంపీ తప్పుడు వార్తల్ని ఖండించే పేరుతో బాధితురాలి పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో వున్న వివరాలు చెప్పడం సిగ్గుచేటు. ప్రైవేట్ అవయవాల బరువు, కనుగొనబడిన లేక కనుగొనబడని వీర్యం వివరాలను చర్చించడానికి, అది గ్యాంగ్ రేప్ అనే అభియోగాలను కొట్టిపారేసే బాధ్యత ఆమె తీసుకున్నారు. బాధితురాలి ఎముక విరిగిందా లేదా అనే చర్చను మొదలుపెట్టి, పోస్ట్‌మార్టంలో అది అబద్ధంగా తేలిందని ప్రకటించారు. భయంకర అత్యాచార నేర స్వభావం నుండి దృష్టిని మరల్చడం కోసం బాధితురాలిపై, ఆమె శరీరంపై ఇటువంటి చర్చను ప్రారంభించడానికి ఇలాంటి వివరాలు మాట్లాడుతున్నారు. అంటే దీనర్థం ఏమిటంటే... అత్యాచారంతో పాటు ఎముకలు విరిగినట్టు రుజువు కాకుంటే, అత్యాచారం 'సాధారణంగానే' జరిగినట్టని అత్యాచారాన్ని సాధారణీకరణ చేస్తారు. ఇప్పుడు జరుగుతున్న అకృత్యాలకు సమాధానంగా గత ప్రభుత్వాలు కూడా ఇలాంటివి ఎన్నో చేశాయని చెప్తారు.

మమతా బెనర్జీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసే వారి తల్లులు, అక్కాచెల్లెళ్ళ చిత్రాల్ని మరోలా మార్చి వారి తలుపులకు అంటిస్తామని టి.ఎం.సి కౌన్సిలర్ ఒకరు అన్నారు. ఇది కూడా మహిళలకు వ్యతిరేకంగా జరిగే హింసను సమర్థించే అత్యాచార సంస్కృతులకు ఉదాహరణ. ఒక మహిళపై అత్యాచారం జరిగితే, నీ నాయకుడ్ని సమర్థించాల్సి వచ్చినప్పుడు, ఆ నేరం అల్పమైనదిగా మారిపోతుంది. ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడంలో బెంగాల్ ప్రభుత్వం రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. కానీ కౌన్సిలర్ చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు అత్యాచార సంస్కృతిలోని మరొక కోణాన్ని తెలియజేస్తున్నాయి.

అత్యాచార కేసుల 'రాజకీయీకరణ'

మహిళలపై జరుగుతున్న నేరాల్ని ఎదుర్కోవడంలో విఫలమయ్యారని, ఒకరినొకరు ఆరోపణలు చేసుకునేందుకు రాజకీయ పార్టీలు 'అత్యాచారాన్ని' ఒక అంశంగా ఉపయోగించుకుంటున్నాయి. అత్యాచారాలను రాజకీయం చేస్తున్నారన్న విమర్శలు తరచూ వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు చాలా కఠినంగా వ్యవహరించాలి. లేదా అత్యాచార కేసుల్లో నిందితుల్ని రక్షించడం వంటి చర్యలకు బాధ్యత వహించాలి. పితృస్వామ్య, కుల ఆధారిత వ్యవస్థ ఉన్న సమాజంలో పెత్తనం చెలాయించడం పురుషుల హక్కు అనే సంస్కృతి రాజకీయ అంశంగా మారింది. వరకట్న హత్యలు, గృహ హింస, చిన్నారులపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు ఇవన్నీ 'రాజకీయ రహిత, మృదువైన సమస్యలు' అంటూ మహిళల విభాగంలో పడేశారు. మహిళల పోరాటాలు, బాధితులు కనబరచిన ధైర్యం ఆ విభాగం తలుపులు బద్దలు కొట్టాయి.

న్యాయం కోసం జరుగుతున్న మన పోరాటాలు అవసరమైన 'రాజకీయీకరణకు', 'సంకుచిత పార్టీ రాజకీయాలకు' మధ్య ఉన్న తేడాను గుర్తించాలి. ఈ తేడాను గుర్తించడం ఎందుకు అవసరమో చెప్పడానికి బెంగాల్ మంచి ఉదాహరణ. డాక్టర్లు స్వయంగా నాయకత్వం వహించిన భారీ నిరసన ఉద్యమాలను బలహీనపర్చి, తక్కువ చేయడానికి బెంగాల్‌లో టి.ఎం.సి, బి.జె.పి లు ప్రయత్నించాయి. ఛాత్ర సమాజ్ వేదికను ఉపయోగించడం ద్వారా బి.జె.పి ఈ సమస్యను నియంత్రించే ప్రయత్నం చేసింది. ఈ ఛాత్ర సమాజ్ వేదిక, టి.ఎం.సి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక హింసాత్మక ప్రదర్శనను నిర్వహించింది. పోలీసుల్ని రెచ్చగొట్టడం, ఎత్తులు పైయెత్తులతో బిజెపి, టీఎంసీల మధ్య సంకుచిత రాజకీయ పోరాటంగా మారింది. బిజెపి తన దృష్టిని అత్యాచార బాధితురాలిపై పెట్టడానికి బదులుగా దృష్టిని తన వైపు మళ్లించుకునేలా బంద్‌కు పిలుపునిచ్చింది. దీనికి భిన్నంగా లెఫ్ట్ ఫ్రంట్ భారీగా సమీకరణలు నిర్వహించి, నిరసనలకు అవసరమైన బలాన్ని చేకూర్చింది. లెఫ్ట్‌ఫ్రంట్ ఇలా చేయడం ద్వారా 'మహిళల ఏకైక రాజకీయేతర' విభాగాన్ని బద్దలు కొట్టడానికి సహాయపడింది. ఈ సందర్భంలో ఉద్యమ నాయకుల అంటే డాక్టర్ల నిర్ణయాలను గౌరవిస్తూ, ఒక బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీ ఉద్యమ డిమాండ్లను ఎలా సమర్థించిందో చూపించింది.

బెంగాల్‌లో లెఫ్ట్‌ఫ్రంట్ స్వతంత్ర సమీకరణల్ని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమీకరణల్ని అప్రతిష్టపాలు చెయ్యాడానికి టి.ఎం.సి అన్ని రకాల ట్రిక్కులను ప్రయోగించింది. అది బాధితకు సంఘీభావం తెలియ చేయడాన్ని కూడా నేరగ్రస్తం చేసేందుకు ప్రయత్నించింది. అంతేగాక సంఘీభావానికి 'రాజకీయ' ఉద్దేశ్యాలను ఆపాదించడం కూడా న్యాయాన్ని కోరుకునే స్వరాలు వినపడకుండా చేయాలని చూసింది. ఇది బాధితురాలికి, ఆమె కుటుంబానికి సామాజిక మద్దతు లేకుండా ఒంటరిని చేస్తుంది. నేరస్తుడు మాత్రం లబ్ధి పొందుతాడు. ఉద్యమాన్ని అప్రతిష్టపాలు చెయ్యాడానికి టి.ఎం.సి అవలంబిస్తున్న ఈ ధోరణిని మనం తిరస్కరించాలి.

కొత్త చట్టం నాటకం

లైంగిక నేరాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, పోలీసులు, సమాజంపై ఉంది. ఢిల్లీలో నిర్భయ కేసు తర్వాత ఏర్పాటైన వర్మ కమిషన్ చట్టంలో మార్పులతో పాటు కొన్ని సిఫార్సులు చేసింది. వాటిలో కొన్ని అమలులోకి వచ్చాయి. దీనిపై మనకు స్పష్టత ఉండాలి. కేవలం చట్టంలో లోపం, బలహీనత వల్లే ఆర్.జి.కర్ నేరం జరిగిందనుకోలేం. అయినా బెంగాల్ ముఖ్యమంత్రి ఆదారాబాదరాగా ఒక చట్టాన్ని తెస్తూ సరికొత్త నాటకం ఆడారు. ఇది దృష్టిని మళ్లించేందుకు అనుసరించిన ఎత్తుగడ. ప్రతిపాదిత చట్టం లోపభూయిష్టమైనది. వాస్తవానికి ఇది, వర్మ కమిషన్ సిఫార్సులకు భిన్నంగా వుంది. ఇలాంటి చర్యలు అత్యాచారానికి, హత్యకు గురైన బాధితురాలికి న్యాయం జరగడానికి ఏ రకంగానూ సహాయపడవు. ప్రభుత్వం, పాలనా యంత్రాంగం తమ జవాబుదారీతనాన్ని అంగీకరించేలా ఒత్తిడి తేవాలి.

/వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు/

కవితలతో ప్రారంభించి నవలల దాకా..

- హాన్‌కాంగ్ సాహితీ ప్రస్థానం



స్టాక్ హోం : ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సాహిత్య పురస్కారాల్లో ఒకటైన నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి దక్షిణ కొరియా రచయిత్రిగా, మొదటి ఆసియన్ మహిళగా పేరొందిన హాన్ కాంగ్ 1970 నవంబరులో సౌత్ జియోల్లా ప్రావిన్స్‌లోని గ్వాంగ్జులో జన్మించారు. సియోల్‌లోని యోన్సి విశ్వవిద్యాలయంలో ఆమె సాహిత్యాన్ని అభ్యసించారు. ఆమె తండ్రి హాన్ సెయింగ్ వోన్ మంచి నవలా రచయిత. హాన్ సాహిత్య జీవితం 1993లో కవితల ద్వారా ప్రారంభమైంది. ఆ మరుసటి సంవత్సరం 'రెడ్ యాంకర్' శీర్షికతో రాసిన చిన్న కథ సియోల్ షిన్మున్ న్యూ రైటర్స్ పోటీలో బహుమతి గెలుచుకుంది. ఆ విధంగా ఆమె నవలా రచయిత్రిగా అరంగేట్రం చేసింది. అప్పటి నుండి ఆమె అనేక అవార్డులు పొందారు. కవితలు, వచన సాహిత్యం రెండింటిలోనూ ఆమెకు మంచి పట్టు ఉంది. హింస, ఛిద్రమైన బతుకులు వంటి అంశాలను ఇతివృత్తంగా చేసుకుని పలు రచనలు చేశారు. ఆంగ్లంలోకి అనువదించిన హాన్ మొదటి నవల 'ది విజిటేరియన్' (కొరియన్‌లో 2007లో ప్రచురితమైంది. ఈ నవల 2016లో బుకర్ ప్రైజ్ గెలుచుకుంది. 'దివైట్ బుక్' 'హ్యూమన్ యాక్ట్స్' 'ఐ డునాట్ బిడ్ ఫేర్‌వెల్' వంటి నవలలు ఆమెకు పలు అవార్డులు తెచ్చిపెట్టాయి. ఆమె చేసిన ఇతర ముఖ్యమైన రచనల్లో 'యెయోసు', 'ఫ్రూట్స్ ఆఫ్ మై వుమన్','యువర్ కోల్డ్ హ్యాండ్స్', 'బ్లాక్ డీర్', 'గ్రీక్ లెసన్స్' ఉన్నాయి.

అంతరించిపోతున్న వన్యప్రాణులు

- అర్ధశతాబ్దిలో 73 శాతం తగ్గుదల
- ధ్వంసమవుతున్న సహజ సంపద
- వాతావరణంలో అనూహ్య మార్పులు
- ఆవాసాలు, ఆహారానికీ ఇబ్బందే

న్యూఢిల్లీ : ప్రపంచంలో వన్యప్రాణుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. గత అర్ధ శతాబ్ద కాలంలో వన్యప్రాణుల సంఖ్య 73 శాతం తగ్గిపోయిందంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థమవుతుంది. రెండు సంవత్సరాల క్రితం వన్యప్రాణుల సంఖ్యలో 69 శాతం తగ్గుదల నమోదు కాగా, ఇప్పుడది 73 శాతానికి చేరింది. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ద్వైవార్షిక నివేదిక ప్రకారం మంచినీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న వన్యప్రాణుల సంఖ్య అత్యధికంగా 85 శాతం తగ్గిపోయింది. భూమి పైన 69 శాతం, సముద్రాలలో 56 శాతం మేర వన్యప్రాణుల సంఖ్య పడిపోయింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ కిర్‌స్టెన్ ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్రకృతి ప్రసాదించిన సహజ సంపద ధ్వంసం కావడం, వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా వన్యప్రాణుల జీవనం దుర్భరంగా మారిందని, దానితో పాటు పర్యావరణ వ్యవస్థ కూడా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం ధరిత్రి ఉనికిని పరిరక్షించే వ్యవస్థలను నష్టపరిచి, సమాజాలను అస్థిరపరుస్తుందని చెప్పారు.

వేర్వేరు ప్రాంతాలు...వేర్వేరు కారణాలు

మన దేశం సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కాలుష్య భూతం వన్యప్రాణుల సంఖ్య తగ్గడానికి కారణమవుతోంది. ఈ ప్రాంతంలో వన్యప్రాణుల సంఖ్య సగటున 60 శాతం తగ్గిపోతోంది. జూలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ అందజేసిన లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పిఐ) ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఎల్‌పిఐలో ప్రపంచంలోని 5,230 జాతులకు చెందిన 32 వేల వన్యప్రాణుల సమాచారం ఉంది. దక్షిణ అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలోనూ వన్యప్రాణుల సంఖ్య వేగంగా తగ్గిపోతోంది. యూరప్, ఉత్తర అమెరికాలో 1970కి ముందే సహజ వనరులపై పెద్ద ఎత్తున ప్రభావం కన్పించింది. అందువల్ల ఈ ప్రాంతాలలో వన్యప్రాణుల సంఖ్యలో పెద్దగా తగ్గుదల కన్పించడం లేదు.

మన దేశంలో...

మనదేశంలో క్షీరదాలు (పాలిచ్చే జంతువులు), పక్షులు, తేనెటీగలు, ఉభయచరాలు (నీటిలోనూ, నేల పైన జీవించగలిగేవి), తాబేళ్ల సంఖ్య వేగంగా పడిపోతోందని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. మన దేశంలో రాబందులకు చెందిన మూడు జాతుల ఉనికి ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగిస్తోంది. తెలుపు రాబందులు, భారతీయ రాబందులు, భారతీయ రాబందులను పోలి ఉండే హిమాలయన్ సన్నముక్కున్న రాబందులు... ఈ మూడు జాతులు ఇప్పుడు చాలా అరుదుగా కన్పిస్తుంటాయి. ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినడం, వివిధ జాతుల వన్యప్రాణులు వేగంగా కనుమరుగు కావడం వంటి పరిణామాలను ముందస్తు హెచ్చరిక సంకేతాలుగా భావించవచ్చు.

పైడితల్లమ్మ జాతరకు రండి

- సిఎం, మంత్రులను ఆహ్వానించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-విజయనగరంకోట

ఈ నెల 14, 15 తేదీల్లో విజయనగరంలో జరిగే పైడితల్లమ్మ జాతరలో పాల్గొనాల్సిందిగా సిఎం చంద్రబాబు నాయుడుతోపాటు కేబినెట్ సహచరులందరినీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం పైడితల్లమ్మ ఉత్సవాలను రాష్ట్ర పండుగ గుర్తించిన నేపథ్యంలో అధికారికంగా మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సిఎం, మంత్రులకు మంత్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

హామీలన్నీ నెరవేరుస్తున్నాం

- మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేదప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడు మండలంలో ఆయన గురువారం మాట్లాడుతూ ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఐదు ప్రధానాంశాలపై చంద్రబాబు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర హ్యాండ్‌బాల్ పోటీల విజేత వైజాగ్

ప్రజాశక్తి- చాగలమర్రి

చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన 53వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌గా వైజాగ్ జట్టు నిలిచింది. గురువారం జరిగిన తుదిపోరులో వైజాగ్, పశ్చిమ గోదావరి జిల్లా జట్లు తలపడ్డాయి. మూడు పాయింట్ల ఆధిక్యంతో వైజాగ్ జట్టు విజేతగా నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన వైజాగ్ జట్టుకు, ద్వితీయ స్థానంలో నిలిచిన పశ్చిమగోదావరి జట్టుకి, మూడవ స్థానంలో ఉమ్మడి విజేతగా నిలిచిన కర్నూలు, సత్యసాయి జిల్లాలు నిలిచాయి. రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శి రామాంజనేయులు, వివిధ జిల్లాల మేనేజర్లు, కోచ్‌లు పాల్గొన్నారు.

1050 చీనీ చెట్లు దగ్ధం

ప్రజాశక్తి - గార్లదిన్నె

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్‌రెడ్డికి చెందిన చీనీతోటకు గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో 1,050 చీనీ చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. తనకు ఉన్న ఏడెకరాల్లో తొమ్మిదేళ్ల కిందట చీనీ చెట్లను నాటానన్నారు. ప్రస్తుతం కాపు దశకు వచ్చాయని, ఈనేపథ్యంలో పంటతోపాటు డ్రిప్ పైపులు, నీటి ట్యాంకులు పూర్తిగా కాలిపోయాయని కన్నీరు మున్నీరయ్యారు. సుమారు రూ.లక్ష వరకూ నష్టం సంభవించిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

14న కుప్పంలో భువనేశ్వరి పర్యటన

ప్రజాశక్తి- కుప్పం రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ పరిధిలో ఈనెల 14 నుంచి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నట్టు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలలో పర్యటిస్తూ మహిళలతో, కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులతో సమావేశమవుతారు. అదేవిధంగా ఎన్‌టిఆర్ ట్రస్ట్ తరపున కుప్పంలో డిఎస్‌సి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి వేల్పుల మరియమ్మ,** భర్త : ఎస్ఎమ్ సోను, ఇంటి నెం.10-90-11, ఇంధిర కాలనీ, చెంచుపేట, తెనాలి - 522202 మరియు **శ్రీమతి వేల్పుల మరియమ్మ (ఋణగ్రహీత),** భర్త: ఎస్ఎమ్ సోను, బ్లాక్ నెం.సి2, ఫ్లాట్ నెం.ఎఫ్5, 1వ ఫ్లోర్, PMAY (U) -YSR జగనన్న నగర్, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి - 522201. **(అకౌంట్ నెం. 398700NT00000038)** వారు **తేది.31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,83,342/-** (అక్షరాల నాలుగు లక్షల ఎనభై మూడు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-04-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.08-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,83,342/-** (అక్షరాల నాలుగు లక్షల ఎనభై మూడు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: తెనాలి (398700)** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సెక్యూరిటీల వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2739/2022, తేది.16.05.2022 మరియు ఎమ్ఓడి డాక్యుమెంట్ నెంబర్ 349/2023, తేది.20.01.2023 ప్రకారం శ్రీమతి వేల్పుల మరియమ్మ, భర్త : ఎస్ఎమ్ సోను గారి పేరున గల ఆస్తి : ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి, సర్వే నెం. 38/2A,38/2B,41/3B,42,43/2/43/3A,43/4,44/5A,44/5B, 44/6A, 47/4A1,47/5,47/7A2,48/1,48/2B, 48/2A1, 49/1,50/1A,50/2B,51,52/1A,52/1B,52/2A,52/2B AND 53/1B లోని మొత్తం ఎ.12.9 సెంట్ల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** బ్లాక్-బి10, **పడమర :** బ్లాక్ - సి1, **దక్షిణం :** 9.00 మీటర్ల వెడల్పు రోడ్డు.

ఈ హద్దులలో మొత్తం బ్లాక్ ఏరియా 574.32 చ॥గ॥ల మొత్తంలో 22.00 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు వాటా భూమి స్థలం మాత్రమే.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, తెనాలి, వైకుంటపురం గుడి ఎదురుగా, చినరావూరు, చినరావూరు గ్రామ PMAY (U) -YSR జగనన్న నగర్, సర్వే నెంబర్ 43/3ఎ మరియు 43/4 లోని పైన తెలిపిన ఆస్తిలోని బ్లాక్ నెం.సి2లో 1వ అంతస్తు నందు 430.0 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియాలోని దామాషా వాటాతో కలిపి)తో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్5 యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్6, **దక్షిణం :** 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్-8, **పడమర :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్-4.

తేది : 08-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి షేక్ షర్మిళ (ఋణగ్రహీత),** భర్త : కరీముల్లా, డి.నెం.14-15-10, మసీద్ వీధి, మోర్రీస్‌పేట, తెనాలి - 522202 మరియు **శ్రీమతి షేక్ షర్మిళ (ఋణగ్రహీత)** భర్త : కరీముల్లా, బ్లాక్ నెం.సి2, ఫ్లాట్ నెం.టి4, 3వ ఫ్లోర్, PMAY (U) -YSR జగనన్న నగర్, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి - 522201. **(అకౌంట్ నెం. 398700NT00000029)** వారు **తేది.01-05-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,75,099/-** (అక్షరాల నాలుగు లక్షల డెబ్భై ఐదు వేల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.02.05.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.07-05-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.08-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 01-05-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,75,099/-** (అక్షరాల నాలుగు లక్షల డెబ్భై ఐదు వేల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.02.05.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: తెనాలి (398700)** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సెక్యూరిటీల వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2743/2022, తేది.27.05.2022 మరియు ఎమ్ఓడి డాక్యుమెంట్ నెంబర్ 351/2023, తేది.20.01.2023 ప్రకారం శ్రీమతి షేక్ షర్మిళ, భర్త : కరీముల్లా గారి పేరున గల ఆస్తి : ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి, సర్వే నెం. 38/2A,38/2B,41/3B,42,43/2/43/3A,43/4,44/5A,44/5B, 44/6A, 47/4A1,47/5,47/7A2,48/1,48/2B, 48/2A1, 49/1,50/1A,50/2B,51,52/1A,52/1B,52/2A,52/2B AND 53/1B లోని మొత్తం ఎ.12.9 సెంట్ల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** బ్లాక్-బి10, **పడమర :** బ్లాక్ - సి1, **దక్షిణం :** 9.00 మీటర్ల వెడల్పు రోడ్డు.

ఈ హద్దులలో మొత్తం బ్లాక్ ఏరియా 574.32 చ॥గ॥ల మొత్తంలో 22.00 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు వాటా భూమి స్థలం మాత్రమే.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, తెనాలి, వైకుంటపురం గుడి ఎదురుగా, చినరావూరు, చినరావూరు గ్రామ PMAY (U) -YSR జగనన్న నగర్, సర్వే నెంబర్ 43/3ఎ మరియు 43/4 లోని పైన తెలిపిన ఆస్తిలోని బ్లాక్ నెం.సి2లో 3వ అంతస్తు నందు 430.0 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియాలోని దామాషా వాటాతో కలిపి)తో గల నివాస ఫ్లాట్ నెం.టి4 యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.టి3, **దక్షిణం :** 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.టి-5, **పడమర :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.టి-1.

తేది : 08-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి కొచ్చర్ల రమాదేవి,** భర్త : శ్రీనివాసరావు, ఇంటి నెం.4-29-39, ఏకలవ్య వీధి, నందులపేట, తెనాలి - 522201 మరియు **శ్రీమతి కొచ్చర్ల రమాదేవి,** భర్త : శ్రీనివాసరావు, బ్లాక్ నెం.సి2, ఫ్లాట్ నెం.ఎఫ్4, 1వ ఫ్లోర్, PMAY (U) -YSR జగనన్న నగర్, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి - 522201. **(అకౌంట్ నెం. 398700NT00000207)** వారు **తేది.31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,77,422/-** (అక్షరాల నాలుగు లక్షల డెబ్భై ఏడు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-04-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.08-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,77,422/-** (అక్షరాల నాలుగు లక్షల డెబ్భై ఏడు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: తెనాలి (398700)** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సెక్యూరిటీల వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2636/2022, తేది.11.05.2022 మరియు ఎమ్ఓడి డాక్యుమెంట్ నెంబర్ 1049/2023, తేది.14.02.2023 ప్రకారం శ్రీమతి కొచ్చర్ల రమాదేవి, భర్త : శ్రీనివాసరావు గారి పేరున గల ఆస్తి : ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి, సర్వే నెం. 38/2A,38/2B,41/3B,42,43/2/43/3A,43/4,44/5A,44/5B, 44/6A, 47/4A1,47/5,47/7A2,48/1,48/2B, 48/2A1, 49/1,50/1A,50/2B,51,52/1A,52/1B,52/2A,52/2B AND 53/1B లోని మొత్తం ఎ.12.9 సెంట్ల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** బ్లాక్-బి10, **పడమర :** బ్లాక్ - సి1, **దక్షిణం :** 9.00 మీటర్ల వెడల్పు రోడ్డు.

ఈ హద్దులలో మొత్తం బ్లాక్ ఏరియా 574.32 చ॥గ॥ల మొత్తంలో 22.00 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు వాటా భూమి స్థలం మాత్రమే.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, తెనాలి, వైకుంటపురం గుడి ఎదురుగా, చినరావూరు, చినరావూరు గ్రామ PMAY (U) -YSR జగనన్న నగర్, సర్వే నెంబర్ 43/3ఎ మరియు 43/4 లోని పైన తెలిపిన ఆస్తిలోని బ్లాక్ నెం.సి2లో 1వ అంతస్తు నందు 430.0 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియాలోని దామాషా వాటాతో కలిపి)తో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్4 యావత్తు ఆస్తి. **హద్దులు : ఉత్తరం :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్3, **దక్షిణం :** 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-5, **పడమర :** సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-1.

తేది : 08-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి చిల్లా అరుణ కుమారి,** భర్త : అజయ్ కుమార్, ఇంటి నెం.20-24-3, అక్కాల వారి వీధి, తెనాలి - 522201 మరియు **శ్రీమతి చిల్లా అరుణ కుమారి (ఋణగ్రహీత),** భర్త : అజయ్ కుమార్, బ్లాక్ నెం.సి2, ఫ్లాట్ నెం.ఎస్6, 2వ ఫ్లోర్, PMAY (U) -YSR జగనన్న నగర్, చినరావూరు గ్రామం, వైకుంటపురం గుడి ఎదురుగా, తెనాలి - 522201. **(అకౌంట్ నెం. 398700NT00000216)** వారు **తేది.31-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,81,879/-** (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్భై తొమ్మిది రూపాయలు మాత్రమే)+ **తేది.01.04.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-04-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. **తేది.17.04.2024న దినపత్రికలలో** ప్రచురించబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.08-10-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 23rd September 2024)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayana Bhavanam, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 13 / 2019 23-09-2024

Union Bank of India, Ayodhya Nagar Branch, Vijayawada, Krishna District
Versus
Sri Kandavalli Sambasiva Rao

To

(CD-1) Sri. Kandavalli Sambasiva Rao, S/o. Sri. Venkateswara Rao, Prop. of M/s. K Sambasiva Rao Furniture Works, D.No. 77-108-9, Payakapuram, Prajasakthi Nagar, Vijayawada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 119 /2018** an amount of **Rs. 16,97,212.41 Ps** (Rupees Sixteen Lakhs Ninety Seven Thousand Two Hundred Twelve and Forty One Paisa only) along with pendentellite and future interest **@ 12% p.a.** compounded with monthly rests from 19.01.2018 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 13/02/2025 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :

16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.

16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 23rd September 2024)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayana Bhavanam, Daba Gardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 1117 / 2019 03-09-2024

Union Bank of India, Ayodhya Nagar Branch, Vijayawada, Krishna District
Versus
M/s. Sree Kanaka Durga Traders & Others

To

(CD-1) M/s. Sree Kanaka Durga Traders, Rep. by its Prop. Smt. T. Rani, D.No. 31-23-29A, Eluru Road, Vijayawada - 520004

(CD-2) Smt. T. Rani, D.No. 31-23-29A, Eluru Road, Vijayawada - 520004

(CD-3) Sri. Mannepalli Venkata Krishna Rao, S/o. Sri. Suryanarayana, Poranki Village, Vijayawada Rural, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 164 /2018** an amount of **Rs. 16,84,778.85 Ps** (Rupees Sixteen Lakhs Eighty Four Thousand Seven Hundred Seventy Eight and Eighty Five Paisa only) along with pendentellite and future interest **@ 12% p.a.** compounded with monthly rests from 12.01.2018 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 07/11/2024 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :

16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.

16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 03rd September 2024)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

విద్యా స్వేచ్ఛకు విఘాతం

- వర్సిటీలలో హిందుత్వ అజెండా
- విద్యార్థుల నిరసనలకు కళ్లెం
- ఉన్నత విద్యపై పట్టు కోసం రాష్ట్రాలతో లడాయి
- గత దశాబ్ద కాలంలో దిగజారిన సూచిక

న్యూఢిల్లీ : గత పదేండ్ల కాలంలో విద్యా స్వేచ్ఛకు సంబంధించిన సూచికలో మన స్థానం పడిపోతూ వస్తోంది. స్కాలర్స్ ఎట్ రిస్క్ (సార్) అకడమిక్ ఫ్రీడం మానిటరింగ్ ప్రాజెక్ట్ ప్రచురించిన వార్షిక నివేదిక ఈ విషయాన్ని తెలియజేసింది. సార్ నెట్‌వర్క్‌లో కొలంబియా యూనివర్సిటీ, డ్యూక్ యూనివర్సిటీ, న్యూయార్క్ యూనివర్సిటీ సహా వివిధ దేశాలకు చెందిన 665 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. భారత్, ఆఫ్ఘనిస్తాన్, చైనా, కొలంబియా, జర్మనీ, హాంగ్‌కాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, నికరాగ్వువా, నైజీరియా, ఆక్రమిత పాలస్తీనా భూభాగం, రష్యా, టర్కీ, సూడాన్, ఉక్రెయిన్, బ్రిటన్, అమెరికా దేశాలలో పరిస్థితులను ఈ నివేదిక విస్తృతంగా పరిశీలించింది. గతేడాది జూలై 1వ తేదీ నుంచి ఈ ఏడాది జూన్ 30 వరకూ 51 దేశాల్లో ఉన్నత విద్యా సంస్థలపై జరిగిన 391 దాడులను నివేదికలో ప్రస్తావించింది.

నివేదికలో ఏముంది?

2013-2023 మధ్యకాలంలో భారత్‌లో విద్యాపరమైన స్వేచ్ఛ 0.6 పాయింట్ల నుంచి 0.2 పాయింట్లకు పడిపోయిందని నివేదిక ఎత్తిచూపింది. 'భారతదేశంలో విద్యార్థులు, అధ్యాపకుల స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతోంది. విశ్వవిద్యాలయాలు, వాటి విధానాలపై హిందూ జాతీయతావాద అజెండాను రుద్దేందుకు, వాటిపై రాజకీయ ఆధిపత్యం చెలాయించేందుకు అధికార బిజెపి ప్రయత్నిస్తోంది. విద్యార్థుల నిరసనలకు కళ్లెం వేయాలని చూస్తోంది' అని తెలిపింది. భారతదేశంలో విద్యాపరమైన స్వేచ్ఛ పూర్తిగా పరిమితం చేయబడిందని సూచిక వివరించింది. 1940వ దశకం మధ్య కాలం తర్వాత ఈ సూచిక ఇంతలా దిగజారడం ఇదే మొదటిసారి. విశ్వవిద్యాలయ ప్రాంగణాలలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు అమలు చేస్తోందంటూ నివేదిక కొన్ని ఉదాహరణలను ప్రస్తావించింది.

రాష్ట్రాలతో కయ్యం

విద్యార్థుల భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, సౌత్ ఆసియన్ యూనివర్సిటీ నూతన విధానాలు ప్రకటించాయి. అకడమిక్ భవనాల సమీపంలో విద్యార్థులు నిరసన తెలపకూడదని జెఎన్‌యు అంటుంటే, క్యాంపస్‌లో అసలు నిరసన ప్రదర్శనలే జరపకూడదని ఎస్‌ఎయు నిషేధం విధించింది. ఉన్నత విద్యపై పట్టు కోసం బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో తలపడుతోంది. ఉదాహరణకు కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఒక చట్ట సవరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో లడాయి పెట్టుకున్నారు. రాష్ట్ర యూనివర్సిటీల ఛాన్సలర్ పదవి నుంచి గవర్నరును తప్పించడమే ఆ సవరణ ఉద్దేశం. ప్రతిపాదిత సవరణకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపకుండా మీనమేషాలు లెక్కించడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో కూడా రాష్ట్రాలతో కేంద్రం ఇలాంటి పేచీలే పెట్టుకుంటోందని నివేదిక తెలిపింది.

అధ్యాపకులపై వేధింపులు

కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి కారణంగా ఓ ప్రొఫెసర్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అశోకా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సవ్యసాచి దాస్ గత సంవత్సరం జూలై 25న ఓ పత్రాన్ని సమర్పించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆయన అందులో ఆరోపించారు. అమెరికాకు చెందిన ప్రయివేటు సంస్థ నేషనల్ బ్యూరో ఆఫ్ రీసెర్చ్ నిర్వహించిన ఓ సదస్సులో ఆయన ఈ పత్రాన్ని సమర్పించారు.

ఈ పత్రంపై ప్రజలు ఆసక్తి చూపడంతో బిజెపి నేతలు దానిపై నేరుగా దాడి చేశారు. విద్యా సంబంధమైన కార్యకలాపాలపై విధించిన మరికొన్ని ఆంక్షలను కూడా నివేదిక ప్రస్తావించింది. ఆర్‌ఎస్‌ఎస్‌ను విమర్శించినందుకు బ్రిటన్‌కు చెందిన ప్రొఫెసర్ నటాషా కౌల్‌ను దేశంలోకి అనుమతించలేదు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతున్న జెఎన్‌యు, జామియా మిల్లియా యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన 200 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. జెఎన్‌యులో రాజకీయ సిద్ధాంత ప్రొఫెసర్ నివేదితా మీనన్ ఉదంతాన్ని కూడా నివేదిక ఎత్తిచూపింది. ఎబివిపికి చెందిన విద్యార్థులు మార్చి 12న ఆమెను అవహేళన చేసి వేధించారు. బాంబే ఐఐటిలో అచిన్ వనాయక్ ప్రసంగాన్ని రద్దు చేశారు. ఆయన రచనలు విమర్శనాత్మకంగా ఉంటాయి. వనాయక్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో రాజకీయ శాస్త్ర విభాగం అధిపతిగా పనిచేశారు.

స్నాతకోత్సవానికి హిందుత్వ వేషధారణలో హాజరైన బెనారస్ యూనివర్సిటీ విద్యార్థులు (ఫైల్)



సాధారణంగా ఉన్న అశోక యూనివర్సిటీ విద్యార్థులు

కేంద్ర పన్నుల్లో వాటా కింద ఎపికి రూ.7,211 కోట్లు విడుదల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర పన్నుల్లో వాటా కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.7,211 కోట్లు, తెలంగాణ రాష్ట్రానికి రూ.3,745 కోట్లు కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. అక్టోబర్ నెలకు గాను రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాను గురువారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులో భాగంగా దేశంలోని 28 రాష్ట్రాలకు గాను రూ.1,78,173 కోట్లను విడుదల చేసినట్లు పేర్కొంది. అక్టోబర్ నెల పన్నుల వాటా కింద రాష్ట్రాలకు కేంద్రం రూ.89,087 కోట్లు, దసరా, దీపావళి నేపథ్యంలో మూలధన వ్యయాన్ని వేగవంతం చేసే ఉద్దేశంతోనే అడ్వాన్స్ ఇన్‌స్టాల్మెంట్ కింద రూ.89,086 కోట్లను కలిపి విడుదల చేసినట్లు పేర్కొంది. పన్నుల వాటాలో ఉత్తరప్రదేశ్‌కు అత్యధికంగా రూ.31,962 కోట్లు విడుదల కాగా, బీహార్‌కు రూ.17,921 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ.13,987 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ.13,404 కోట్లు విడుదలయ్యాయి. అత్యల్పంగా గోవాకు రూ.688 కోట్లు, సిక్కింకు రూ.691 కోట్లు, మిజోరమ్‌కు రూ.891 కోట్లు విడుదలయ్యాయి.

నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో 14 వాయిదాల్లో కేంద్ర పన్నుల వాటాను రాష్ట్రాలకు పంపిణీ చేయొచ్చని తెలిపింది. 11 నెలల్లో పదకొండు వాయిదాలతో పాటు మార్చిలో మూడు సార్లు పన్నుల వాటాను విడుదల చేసినట్లు వెల్లడించింది. పండగల సీజన్‌లో అభివృద్ధి, సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సాయం చేసే ఉద్దేశంతోనే తాజాగా అడ్వాన్స్ ఇన్‌స్టాల్మెంట్‌ను పంపిణీ చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

వయనాడ్‌కు సహాయం చేయండి

- కేంద్రానికి హైకోర్టు సూచన
- తప్పుడు వార్తలు మానుకోవాలని మీడియాకు ఆదేశం

కొచ్చి : కేరళలోని వయనాడ్‌లో విపత్తుకు సంబంధించి కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సహాయం చేయాలని కేరళ హైకోర్టు కోరింది. విపత్తుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, రూపొందించిన అంచనాలపై తప్పుడు కథనాలను ఇవ్వడం మానుకోవాలని మీడియాకు సూచించింది. విపత్తు నిర్వహణ అథారిటీ కార్యకలాపాలు కోర్టుకు తెలుసనని, మీడియాను ఒప్పించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. వాయనాడ్ పునరావాస ప్రక్రియను ప్రతికూలంగా ప్రభావితం చేయడం ప్రజాప్రయోజనాలకు విరుద్ధమని హైకోర్టు డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది.

సిఎఎ లబ్దిదారుల వివరాలు అందుబాటులో లేవు

- ఆర్‌టిఐ ప్రశ్నకు కేంద్ర హోం శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టం, 2019 (సిఎఎ) కింద భారత పౌరులుగా మారినవారి వివరాలు తక్షణమే అందుబాటులో లేవని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద హిందూ దినపత్రిక దాఖలు చేసిన దరఖాస్తుపై హోం శాఖ స్పందించింది. ఇప్పటికే అందుబాటులో సిద్ధంగా వున్న సమాచారం కావాలంటే ఇస్తామని తెలిపింది. ఈ నెల 3న ఈమేరకు సమాధానం ఇచ్చింది. ఆర్‌టిఐ చట్టం కింద దరఖాస్తుదారులకు అందజేసేందుకు గానూ కేంద్ర ప్రజా సమాచార అధికారి (సిపిఐఒ) సమాచారాన్ని సేకరించుకోవాల్సిన అవసరం లేదని ఆ సమాధానంలో పేర్కొన్నారు. సిఎఎ కింద ఎంతమంది పౌరసత్వం తీసుకున్నారు, ఎన్ని దరఖాస్తులు అందాయి, ఇంకా పెండింగ్‌లో ఎన్ని వున్నాయనే వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నామని ఆర్‌టిఐ దరఖాస్తు పేర్కొంది. సిఎఎ కింద అందుకున్న దరఖాస్తులని రికార్డు చేయాల్సిన నిబంధనలేవీ తమకు లేవని ఎంహెచ్‌ఎ పేర్కొంది.

సిఎఎ కింద బంగ్లాదేశ్‌కి చెందిన హిందువు మొదటగా పౌరసత్వం అందుకున్నారు. సిఎఎ లబ్దిదారుల సంఖ్య కచ్చితంగా తెలియరాలేదు. లక్షలు, కోట్ల మంది ప్రజలు ఈ చట్టం వల్ల ప్రయోజనం పొందుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రకటించారని, వాస్తవానికి దాదాపు 31వేల మంది మాత్రమే తక్షణ లబ్దిదారులు వుండొచ్చునని ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ పార్లమెంటరీ కమిటీ ముందు మాట్లాడుతూ చెప్పారు.

ఎందుకు ఓడాం?

- హర్యానాపై కాంగ్రెస్ పెద్దల సమీక్ష
- హుడా, పిసిసి చీఫ్ డుమ్మా

న్యూఢిల్లీ : హర్యానాలో ఎదురైన పరాజయంపై కాంగ్రెస్ పెద్దలు గురువారం సమీక్ష నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో ఆయన నివాసంలో జరిగిన ఈ సమావేశానికి అగ్రనేత రాహుల్ గాంధీ, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ఎన్నికల పరిశీలకులు అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్, రాష్ట్రానికి చెందిన ఎఐసిసి కార్యదర్శులు హాజరయ్యారు. మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడా, పిసిసి అధ్యక్షుడు ఉదయ్ భాన్ ఈ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. ఫలితాలు అనూహ్యంగా వచ్చాయని, ఎగ్జిట్ - ఎగ్జాట్ పోల్స్ మధ్య చాలా తేడా ఉన్నదని, దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని సమావేశం అనంతరం మాకెన్ తెలిపారు. అంతర్గత కుమ్ములాటలే పార్టీ ఓటమికి కారణమా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు మాకెన్ బదులిస్తూ 'చాలా అంశాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ నుంచి అంతర్గత విభేదాల వరకూ.. వీటన్నింటిపైన చర్చించాం. భవిష్యత్తులో కూడా చర్చిస్తాం. ఎందుకంటే ఇది అతి పెద్ద కుదుపు. ఓ గంటలోనో, గంటన్నరలోనో అన్ని విషయాలు చర్చించలేం' అని తెలిపారు.

ఢిల్లీలో రూ.2వేలకోట్ల విలువైన కొకైన్ స్వాధీనం

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని రమేశ్‌నగర్‌లో దాదాపు 200 కిలోల కొకైన్‌ను పోలీసులు పట్టుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దాని ధర రూ.2వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా. నైరుతి ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లో రూ.5వేలకోట్లపైగా విలువైన 562 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేశారు. పశ్చిమ ఢిల్లీలోని రమేశ్‌నగర్ ప్రాంతంలో దాడులు కొనసాగుతున్నాయని ఓ అధికారి పేర్కొన్నారు. ప్రస్తుతం ఒకరిని అరెస్టు చేశామని.. నిందితుడిని మహ్మద్ షఫీగా గుర్తించారు. రమేష్ నగర్‌లో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్న గోదాములో డ్రగ్స్‌ను ఉంచిన వ్యక్తి బ్రిటిష్ పౌరుడు కాగా.. కొకైన్‌ను అక్కడే ఉంచి అతను పరారయ్యాడు. ఇంతకు ముందు అక్టోబర్ 2న మహిపాల్‌పూర్ ప్రాంతంలోని ఓ గోదాం నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు గతవారం రోజుల వ్యవధిలోనే రూ.7వేలకోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

భారత్-ఆసియాన్ స్నేహ బంధం విలువైనది

- లావోస్ సదస్సులో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

వియాంటియాన్ : ప్రపంచంలో కొన్ని ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలతో సతమతమవుతున్న సమయంలో భారత్ - ఆసియాన్ స్నేహ బంధం చాలా ముఖ్యమైనదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇక్కడ ప్రారంభమైన 21వ భారత్-ఆసియాన్ సదస్సునుద్దేశించి ఆయన గురువారం ప్రసంగించారు. పదేళ్ల క్రితం తాను ప్రాచ్య దేశాల విధానాన్ని ప్రకటించానని, దీనివల్ల ఈ దశాబ్ద కాలంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య చారిత్రక సంబంధాలకు కొత్త శక్తి సామర్థ్యాలు, దిశా నిర్దేశం అందాయని చెప్పారు. భారత్ - ఆసియాన్ సదస్సు, తూర్పు ఆసియా దేశాల సదస్సులకు హాజరయ్యేందుకు మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం లావోస్ వచ్చారు. గత దశాబ్ద కాలంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య వాణిజ్యం రెట్టింపు అయిందని, ప్రస్తుతం 13వేల కోట్ల డాలర్లకు పైగానే వుందని అన్నారు. 21వ శతాబ్దం భారత్, ఆసియాన్ దేశాల శతాబ్దమని తాను నమ్ముతున్నానని చెప్పారు. భారత్-ఆసియాన్ దేశాల మధ్య స్నేహం, సమన్వయం, చర్చలు, సహకార ప్రక్రియ అనేది చాలా కీలకమైనవన్నారు. ప్రపంచంలోని పలు ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలతో కునారిల్లుతున్న తరుణంలో ఈ స్నేహ, సహకారాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని మోడీ పేర్కొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా తండ్రి యొక్క స్థిరాస్తి తాలూకూ ఒరిజినల్ దస్తావేజు నెం.7618/2006 మరియు లింకు దస్తావేజు నెం.1276/1955 లను బయ్యర్స్‌కి చూపించి పేపర్స్ ఉన్న కవర్‌ను బైక్‌కి తగిలించుకుని ఫంక్షన్ నిమిత్తం తుళ్ళూరుకు వెళ్ళినాను, ఒరిజినల్ మరియు లింకు దస్తావేజులు ఉన్న కవర్ తుళ్ళూరులో పోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. దస్తావేజులు దొరికిన వారు దయచేసి క్రింది అడ్రస్సు నందు తెలుపగలరని మనవి.

అడ్రస్: ఆళ్ళ శివ సాయి ప్రావాన్ కుమార్, తండ్రి: ఆళ్ళ చంద్రశేఖరరావు, డోర్ నెం.11-879, ద్వారకా నగర్ 1వ లైన్, నగరాలు, అమరావతి రోడ్డు, గుంటూరు. ఫోన్: 91666 99099

ఇ-వేలం ప్రకటన
(బ్యాగుల్లో నిలువచేసిన వరద బారిన పడిన పివిసి పైపులు, ఫిటింగ్స్, ముడిసరుకు& సిప్ స్టాక్)

మెసర్స్ శ్రీ దత్తా పాలిమర్ ఇండస్ట్రీస్ కు చెందిన (సర్వే నిర్వహించిన వారు: వి. అబ్బు రావు ఐఎస్& ఎల్ఎ ప్రైవేట్ లిమిటెడ్) సుమారు 33,516కిలోల పివిసి పైపులు, కేసింగ్, క్యాపింగ్, బెండ్స్, బాక్స్, 2) 20,360కిలోల ముడిసరుకు, రెసిన్ అండర్ ప్రాసెస్, ప్యాకింగ్ మెటీరియల్, పులివెర్జెర్, 3) సుమారు 1 మె.ట.ల మెటల్ స్క్రాప్ (అనగా.,హీటర్, మోటర్స్, బేరింగ్స్) ల సాల్వేజ్ కొరకు "కిలో ప్రాతిపదికన" ఖచ్చితంగా "ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన డిస్పోజల్ కొరకు ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఇ-వేలం ఫారాలు ఆహ్వానింపబడుచున్నవి. పై మెటీరియల్స్ యొక్క సాల్వేజిని పరిశీలించు ప్రదేశం: ఆర్.ఎస్.నం.408/5, 4వ లేన్, కబేలా ఇండస్ట్రియల్ ఏరియా, గొల్లపుడి, విజయవాడ-520012 వద్ద శ్రీ నితిన్ (8810331841) నుండి ముందస్తు అనుమతి తీసుకొన్న తరువాత 14.10.24 నుండి 22.10.24 మధ్య పరిశీలించవచ్చును. ఇ-వేలం ఫారాల కొరకు, సంప్రదించండి: మిస్ ఖుషి, మొబైల్: 9990857386.

సాల్వర్ సెట్లెర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (యాక్షనరీర్స్)
చిరునామా: 203, 2వ అంతస్తు, ఉషా కిరణ్ బిల్డింగ్, ఆజాద్‌పూర్ కమర్షియల్ కాంప్లెక్స్, ఢిల్లీ-110033.
లేదా డౌన్‌లోడ్ చేసుకొను వెబ్‌సైట్: www.salvorsettlers.com
ఇ-వేలం ఫారం దాఖలుచేయుటకొరకు చివరి తేది 23.10.24న మ॥12.30గం.లు

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి ఆఫీస్ : # 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. ఫోన్ : 0863-2333064. మొబైల్ : 76250 79146 ఇ-మెయిల్ : guntur@canfinhomes.com CIN No.L85110KA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[proviso to rule 8 (6)]
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి తేది.14.11.2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే శ్రీ కుచిమంచి సుబ్రహ్మణ్యం (ఋణగ్రహీత), శ్రీమతి కుచిమంచి సావిత్రి (సహ-ఋణగ్రహీత) మరియు శ్రీమతి మాలెంపాటి పూర్ణ కుమారి (హామీదారు) వార్లను తేది.10.10.2024 నాటికి రూ.6,86,550/- (అక్షరాల ఆరు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.20,80,000/- (అక్షరాల ఇరవై లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు రూ.2,08,000/- (అక్షరాల రెండు లక్షల ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-జిల్లా, నందివెలుగు గ్రామ మరియు గ్రామ పంచాయితీ, డి.నెం.11/3 వద్ద మొత్తం ఎ.0-70 సెంట్లలో దక్షిణం వైపున 1849 చ॥గ॥లు నందు "రాధా రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ ఆస్తి సేల్ డీడ్ నెం.2581/2014. హద్దులు: ఉత్తరం: ఆరిశెట్టి రాధారాణి గారి మిగిలిన ప్లాటు, దక్షిణం: హనుమాన్ పాలెం రోడ్, తూర్పు: కె.గంగాధర్ తిలక్ గారి భూమి, పడమర: ఆరిశెట్టి వెంకట రావు గారి భూమి.
షెడ్యూల్ బి: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-జిల్లా, నందివెలుగు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం.11/3 వద్ద మొత్తం 1849 చ॥గ॥లలో 1100 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ కలిపి) ప్లింత్ ఏరియా నందు "రాధా రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్, మొదటి అంతస్థు, ఫ్లాట్ నెం.204 నందు 54.60 చ॥గ॥ల అనిర్దేశ్య మరియు అవిభాజ్యమైన స్థలం కలిగి, సెమీ ఫినిష్ట్ డబుల్ బెడ్ రూమ్ యావత్తు ఆస్తి హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్.
ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.
ఇ-వేలంలో పాల్గొనడానికి https://sarfaesi.auctontiger.net లింకను చూడగలరు.
తేది : 10.10.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ (ఇపిఎఫ్ఓ) కార్యాలయ చిరునామాలో మార్పు గురించి సమాచారం

ఇపిఎఫ్ఓ తన కొత్త కార్యాలయ ప్రాంగణానికి మారింది. కార్యాలయ చిరునామా క్రింద ఇవ్వబడింది.

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్
(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ)
ప్లాట్ ఎ గ్రౌండ్ ఫ్లోర్
ఆఫీస్ బ్లాక్-2
తూర్పు కిద్వాయి నగర్
న్యూ ఢిల్లీ-110023

పైన పేర్కొన్న కొత్త చిరునామాలో అధికారాన్ని సంప్రదించవచ్చు.
ఇది ఇపిఎఫ్ఓలోని వాటాదారులందరికీ మరియు సాధారణ ప్రజల సమాచారం కొరకు.

రీజినల్ పి ఎఫ్ కమీషినర్
అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ (ఎఎస్‌డి)

దయచేసి మా వెబ్‌సైట్ ను సందర్శించండి
వెబ్‌సైట్ : www.epfindia.gov.in, www.epfindia.nic.in

cbc 23109/12/0001/2425

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIRCLE SASTRA CENTRE డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200) [illegible]
... 43/4 లోని పైన తెలిపిన ఆస్తిలోని బ్లాక్ నెం.సి2లో 1వ అంతస్తు నందు 430.0 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియాలోని దామాషా వాటాతో కలిపి)తో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్9 యావత్తు ఆస్తి. హద్దులు : ఉత్తరం : సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్10, దక్షిణం : 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్-12, పడమర : సి2 బ్లాక్, ఫ్లాట్ నెం.ఎఫ్-8.
తేది : 08-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి పంజాబ్ నేషనల్ బ్యాంక్

Union Bank of India (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
ఋణగ్రహీతలు/ దరఖాస్తుదారు: 1) శ్రీ దివ్వెల ప్రవీణ్ కుమార్, తండ్రి: శివరామ కృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, అయ్యప్ప టవర్స్, బ్రాహ్మిన్ వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా- 520001. శ్రీ దివ్వెల ప్రవీణ్ కుమార్, తండ్రి: శివరామ కృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్3, మొదటి అంతస్తు, బాలాజీ రెసిడెన్సీ, ఉండవల్లి గ్రామ పంచాయితీ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. శ్రీ దివ్వెల ప్రవీణ్‌కుమార్, కేరాఫ్ : విజయగణపతి గార్లపాటి స్టీల్స్, శివాలయం వీధి, 1 టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001, 2) శ్రీమతి వెలుగురి జ్ఞాన ఆలేఖ్య, తండ్రి : వి.వి. సురేష్, 32-26-61/2, ఎస్.వి.ఆర్. వీధి, మాచవరం, విజయవాడ, కృష్ణా జిల్లా-520004. శ్రీమతి వెలుగురి జ్ఞాన ఆలేఖ్య, భర్త: దివ్వెల ప్రవీణ్ కుమార్, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్3, మొదటి అంతస్తు, బాలాజీ రెసిడెన్సీ, ఉండవల్లి గ్రామ పంచాయితీ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. శ్రీమతి వెలుగురి జ్ఞాన ఆలేఖ్య, భర్త: దివ్వెల ప్రవీణ్ కుమార్, కేరాఫ్ : విజయగణపతి గార్లపాటి స్టీల్స్, శివాలయం వీధి, 1 టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.
అయ్యా / అమ్మా,
విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా చిరునామాదారు నెం.1 మరియు 2 వ వారు మా భారతి నగర్ బ్రాంచ్ నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలో మరియు ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను 29-12-2023 న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. తేది.02.09.2024 నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము రూ.32,06,068.31 పై॥ [illegible]

సౌకర్యం	NPA తేది 29.12.2023 నాటికి బకాయి మొత్తం	01.09.2024 వరకు వర్తించని వడ్డీ	[illegible]	[illegible]	మొత్తం బకాయిలు
హౌసింగ్ లోన్ 640606650000115	రూ. 28,93,478.31	[illegible]	-	రూ. 51766.00	రూ. 32,06,068.31
గ్రాండ్ టోటల్	రూ. 28,93,478.31	[illegible]	-	రూ. 51766.00	రూ. 32,06,068.31

[illegible]
SARFAESI ... [illegible]
తేది : 03-09-2024 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
ఇ-వేలం - విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ... గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా ... మరియు వాస్తవంలో జి ఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది) ... యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం ... సెక్యూర్డ్ అసెట్స్‌ను 12/11/2024న "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది ..." ... https://www.bankeauctions.com. వద్ద సంప్రదించగలరని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. [illegible]

క్ర. సం.	ప్రతిపాదన నం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎండి (రిజర్వు ధరలో 10%) (ఎఫ్)	ఇఎండి సమర్పణ తేదీ (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/కోర్టు కేసులు (కె)
1	లోన్ నం.: HL0053H16100063 పఠాన్ రఫీ ఖాన్ (ఋణగ్రహీత), పఠాన్ గౌసియా (సహ ఋణగ్రహీత)	నోటీసు తేది : 07/10/2023, మొత్తం బకాయి : రూ.17,21,528.21/- (పదిహేడు లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) 07/10/2023 నాటికి చెల్లింపుతోపాటు రియలైజేషన్ వరకు @ 14.80 శాతం వడ్డీ.	భౌతికం	ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, ... పెదపులిపాక పంచాయతీ, ... శ్రీ వెంకటరమణ నిలయం ... మొత్తం ఆ ముక్క మరియు ... ఓపెన్ టు స్కై, పడమర : ... దక్షిణం : ఫ్లాట్ నం.ఎస్ఎఫ్- ... [illegible]	రూ.16,40,623/- [illegible]	రూ.1,64,062.3/- [illegible]	30/10/2024 సా.5 గం.ల ముందు	10,000/-	23/10/2024 (11AM - 4PM)	12/11/2024 (11 AM- 2PM)	లేదు

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటర్ శాఖ మరియు వేలం ప్రాపర్టీలను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీ ... ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమై ... ఆసక్తిగల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటు ... నం.:7291981124,25,26 సపోర్ట్ ఇ మెయిల్ ఐడి : Support@bankeauctions.com సంప్రదించాల్సిన వ్యక్తి : ధర్మి పి., ఇ మెయిల్ ... ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు "పూనావల్ల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్", బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్ ... 700001 ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో 30/10/2024న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది ... ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్ ... మొగల్రాజపురం, విజయవాడ, మొబైల్ నెం. +91 9567626050 ఇ-మెయిల్ rahul.r1 @poonawallahousing.com. తదుపరి వివర ... https://www.bankeauctions.com & www.grihumhousing.com ... [illegible]
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద ... [illegible]
తేది : 11.10.2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

గంతకు తగ్గ బొంత

రాజీపేట గ్రామంలో అప్పారావు, అప్పయ్యమ్మ దంపతులు నివసిస్తున్నారు. వారు వ్యవసాయ కూలీలు. రెక్కాడితే కాని డొక్కాడని జీవనం వారిది. వారి ఒక్కగానొక్క కొడుకు రాకేష్. వాడికి చదువు సంధ్యలు ఒంటబట్టలేదు. అమ్మానాన్నకి పనిలో సాయం కూడా చేసేవాడు కాదు. 'తిండికి తిమ్మరాజువి పనికి పోతురాజువి' అని తండ్రి ఎప్పుడూ తిట్టేవాడు. అయినా 'దున్నపోతు మీద వాన పడ్డట్లు' అవేవీ పట్టించుకునే వాడు కాదు రాకేష్.

'పెళ్లి చేస్తే పిచ్చి కుదురుతుందన్నట్లు' అప్పుడైనా పిల్లాడికి బాధ్యత వస్తుందేమోనన్న ఆశతో కొడుక్కి పెళ్లి సంబంధాలు చూడడం మొదలుపెట్టాడు అప్పారావు. అది విన్న వారంతా 'తాదూర సందులేదు, మెడకో డోలు' కూడానా అని నవ్వుకున్నారు. ఎలాగైతేనేం కొన్నాళ్లకి కాకుల పాలెం గ్రామానికి చెందిన తిక్కల కుమారితో రాకేష్ వివాహం జరిగింది.

తిక్కల కుమారికి కట్టు బొట్టు, వంటా వార్పూ, పనీ పాటు ఏమీ చేతకావు. ఈ జంటని చూసి ఊళ్ళో వాళ్ళంతా 'గంతకి తగ్గ బొంత' అనడం మొదలుపెట్టారు. 'నాన్నా అందరూ మా జంటని చూసి 'గంతకు తగ్గ బొంత' అంటున్నారు ఎందుకు?' అని అడిగాడు రాకేష్. అప్పుడు అప్పారావు ఇంట్లో ఉన్న నులక మంచాన్ని చూపించి 'దీనిని చూడు నులక తెగిపోయి కుక్కి అయిపోయింది. గంత ఉండటం వల్ల పడుకోవడానికి అవడం లేదు. అలాగని కొత్త నులక కొనడానికి నా దగ్గర డబ్బులు లేవు. అందుకని దీనిమీద ఒక బొంత పర్చుకుని పడుకుంటున్నాను. 'గంతకు తగ్గ బొంత' అంటే ఇదే. నువ్వు ఏ పనీ చెయ్యవు. నీ పెళ్ళానికీ ఏ పనీ చేతకాదు. ఇద్దరూ ఒకరికి కొకరు సరైన జోడీ అని ఊళ్ళో వాళ్ల ఉద్దేశం. అందుకే అలా అన్నారు' అని చెప్పాడు తండ్రి.

- కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.



__pple __us
__andy __og
__gg __rog
__irl __at
__ce __nt

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న బొమ్మలను ఆంగ్లంలో ఏమంటారో పక్కనే ఇచ్చాం. అయితే ఆ పదంలో ఖాళీగా ఉన్న గడిలో సరైన అక్షరం మీరే రాయాలి మరి.

నేను గీసిన బొమ్మ

మట్టపర్తి కళ్యాణి,
6వ తరగతి,
ఎంపిపియుపి స్కూల్,
నడవపల్లి,
డా. బి. ఆర్. అంబేద్కర్
కోనసీమ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సంస్కృతి, సంప్రదాయాలకు దర్పణం పట్టేలా విజయనగరం ఉత్సవాలు

విజయనగరం పైడితల్లమ్మవారి పండగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. దీనికి అనుబంధంగా నిర్వహిస్తున్న విజయనగర ఉత్సవాలు కూడా గ్రామీణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడతాయి. సాంస్కృతిక రాజధానిగా, కళలకు కాణాచిగా, విద్యల నగరంగా ఘనతికెక్కిన ఈ నగరం భిన్న సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక. ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించబోయే పైడితల్లమ్మవారి జాతరకు నగరం ముస్తాబవుతోంది. 13,14 తేదీల్లో జరగబోయే ఉత్సవాల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఇటు ఉత్సవాలు, అటు పైడితల్లమ్మవారి పండగ భిన్నత్వంలో ఏకత్వంలా విభిన్న జాతులు, కులాల వారిని ఐక్యం చేస్తుందనడంలో సందేహం లేదు. శతాబ్దాల క్రితం నుంచి నిర్వహిస్తున్న ఈ పండగ వెనుక ప్రజల విశ్వాసం, సంప్రదాయాలు దాగివున్నాయి. అన్ని మతాలు, సామాజిక వర్గాలు కలగలిసి జరుపుకునే పండగ ఇది. అందుకే ఏటా లక్షల మంది జనం భాగస్వామ్య మౌతున్నారు. ఈ ఏడాది అందుకు తగ్గట్టే అధికారులు అంచనా వేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.

సమాజంలో ప్రతి పండగ వెనుకా ఒక విజయం లేదా ఒక నిర్మాణాత్మక సందేశం ఉన్నట్టే పైడితలమ్మ పండగకు కూడా వ్యవసాయం, శాంతియుత వాతావరణం అనే ప్రత్యేకతలు ఉన్నాయి. నేడు లక్షలాది మంది అభిమానం చూరగొంటున్న ఈ జాతరకు, బొబ్బిలి యుద్ధానికి సంబంధం ఉందని నేటికీ కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. 17వ శతాబ్ధంలో విజయనగరం, బొబ్బిలి రాజుల మధ్య యుద్ధాలు జరుగుతుండేవి. యుద్ధాలు జరుగుతున్నప్పుడల్లా వందలాదిగా జననష్టం జరిగేది. రక్తపాతానికి దూరంగా ఉండాలని విజయనగర పూసపాటి రాజవంశీయులకి వారి ఆడపడుచు అప్పలకొండమాంబ హితబోధ చేసేవారట. అయితే విజయనగర సంస్థానాధీసుడైన విజయరామ గజపతిరాజు వినిపించుకోలేదు. 1757లో అప్పటి బ్రిటీష్ పాలనాధికారి బుస్సీతో చేతులు కలిపి దొడ్డిదారిలో బొబ్బిలి రాజులను ఓడించినట్టు చరిత్ర చెబుతోంది. భవిష్యత్తు పరిణామాల పట్ల ఆందోళన చెందిన అప్పలకొండమాంబ మంచంపట్టి తనువు చాలించారట. యుద్ధకాలంలో శాంతియుత వాతావరణం కోసం ప్రయత్నించిన ఆమె (పైడితలమ్మ)పేరిట, విజయనగరం, బొబ్బిలి ప్రాంత ప్రజల్లో నెలకొన్ని వైషమ్యాలను పారద్రోలి, ఒక్కతాటి పైకి తీసుకొచ్చే ఉద్దేశంతో 1758నుంచి ఏటా విజయదశమి వెళ్లిన మరుసటి మంగళవారం పైడితల్లమ్మ పండగ నిర్వహిస్తున్నారు.

నెల రోజుల ముందు నుంచే పండగ హడావుడి

దసరా వెళ్లిన మరుసటి మంగళవారమే సిరిమానోత్సవం నిర్వహిస్తుంటారు. లక్షలాదిగా హాజరయ్యే సిరిమానోత్సవానికి నెల రోజులు ముందుగానే పందిరి రాటతో పండగ హడావుడి ప్రారంభమౌతుంది. సిరిమానోత్సవానికి ముందు రోజు తొలేళ్ల ఉత్సవం, అక్కడి నుంచి వారం రోజుల తరువాత జరిపే తెప్పోత్సవం పండగలో ముఖ్యమైన ఘట్టాలు. ఉయ్యాల కంబాలు కార్యకార్యక్రమంతో పండగ ముగుస్తుంది. పైడితల్లి ఆలయంలో సమర్పించిన వ్యవసాయ విత్తనాలను తొలేళ్ల ఉత్సవంలో భాగంగా కోట వద్దకు తెచ్చి పంచడం, వాటిని స్వీకరించేందుకు రైతులు పోటీ పడడం వంటి సన్నివేశాలు గ్రామీణ సంస్కృతికి అద్దం పడతాయి. ఉత్సవాల ప్రారంభానికి పది రోజుల ముందునుంచే పట్టణంలో పండగ శోభ సంతరించుకుంటుంది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పైడితల్లమ్మ ఆలయాలు, అలనాటి కోట, గంటస్తంభం, సంగీత, సాహిత్య కేంద్రాలు విద్యుత్ అలంకరణతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. పండక్కి రెండు రోజుల ముందు నుంచే ఇళ్లల్లో వంటకాల ఘుమఘుమలు నోరూరిస్తాయి. ఇళ్లల్లో ఆడపడుచుల హడావుడి మొదలవుతుంది. అమ్మవారికి ఘటాలను అర్పిస్తారు. పూర్వం నుంచి ఆలయ అనువంశిక ధర్మరక్తలైన పూసపాటి వంశీయులు ఉత్సవంలో తప్పనిసరిగా భాగస్వామవుతారు. గత ఏడాది నుంచీ రాష్ట్రీయపండగగా గుర్తించడంతో ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

సిరిమానోత్సవంలో విశేషాలెన్నో..

పైడితల్లమ్మవారి పండగలో సిరిమానోత్సవం తలమానికంగా నిలుస్తుంది. సుమారు 40 అడుగుల ఎత్తుగల సిరిమాను పీఠికపై అమ్మవారి ఆలయ అనువంశిక పూజారి అవరోధిస్తారు. ఆలయం నుంచి సమీపంలో వున్న విజయనగరం కోటగుమ్మానికి ముమ్మాటు తిరుగుతుంది. దీన్ని తిలకించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు రాష్ట్ర నలుమూల నుంచీ, ఒడిశా నుంచి లక్షలాది మంది తరలివస్తుంటారు. అనేక జానపద కళారూపాలు సందర్శకులను కనువిందు చేస్తాయి. డప్పువాయిద్యం, ఈ ప్రాంతంలో అత్యంత ప్రాచుర్యం పొందిన పులివేషాలు, చిత్ర, విచిత్ర వేషధారణలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. కేవలం సిరిమాను తిరిగే కోట, పైడితలమ్మ ఆలయం మధ్యనే కాకుండా వీధివీధినా ఇటువంటి కళారూపాలు కనువిందు చేస్తాయి.

ఉత్సవాల ప్రారంభం నుంచీ ముగిసేవరకూ వరకు అనేక సామాజిక తరగతుల శ్రమ ఇందులో ఇమిడి ఉంటుంది. సిరిమాను గుర్తించింది మొదలు దాన్ని సంప్రదాయ పూజలతో తెగ్గొట్టడం, పూజారి ఇంటికి తరలించడం, అక్కడ ఉత్సవానికి అనుగుణంగా రూపొందించడం వరకు విశ్వబ్రాహ్మణులు, వేదపండితులు, రజకులు వంటి అనేక కులవృత్తులవారి శ్రమ ఉంటుంది. పాలకపార్టీలు మతోన్మాదుల కనుసన్నల్లో నడుచుకుంటున్న ఈ నేపథ్యంలో సమైఖ్యతను, శాంతియుత వాతావరణాన్ని గుర్తుచేసే పైడితల్లమ్మ పండగ, ఇందులో ఇమిడి ఉన్న కళలు, సంస్కృతి, సంప్రదాయాలే రక్షణగా నిలుస్తాయనడంలో సందేహం లేదు. ఈ ఏడాది పెదతాడివాడ ప్రాంతంలోని చింతచెట్టును సిరిమానుగా గుర్తించారు.

ముస్తాబైన విజయనగరం

సుమారు 265 ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న విజయనగరం పైడితల్లమ్మ పండగ వివిధ కళాప్రదర్శనలతో కళకళలాడుతోంది. పండగవేళ పట్టణమంతా శోభాయమానంగా మారింది. పూర్వం రైతాంగం మాత్రమే నిర్వహించుకునే ఈ పండగ కాలక్రమేణ వృత్తిదారులు, వ్యాపారులు ఇలా అన్ని తరగతులవారినీ భాగస్వామ్యం చేసింది. చివరకు కులమతాలకతీతంగా మారింది.

జాతరకు అనుబంధంగా విజయనగరం ఉత్సవాలు

సిరిమానోత్సవానికి అనుబంధంగా ఈనెల 13, 14వ తేదీల్లో విజయనగరం-2024 ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలు జిల్లా చరిత్రతోపాటు వినోదం, విజ్ఞానం, క్రీడా సూర్ఫిని నింపనున్నాయి. భిన్న మతాల సమ్మేళనం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. ఈ ఏడాది ఆనందగజపతి ఆడిటోరియం, గురజాడ కళా భారతి, కోట, సంస్కృత కళాశాల, అయోధ్యమైదానం వేదికలుగా కళాకారులు, క్రీడాకారులు, సాహితీ ప్రియులు అలరించనున్నారు. కవి సమ్మేళనాలు, అవధానాలతో ఆలోచింపజేయనున్నారు.

- కె.రమేష్‌నాయుడు
స్టాఫ్‌రిపోర్టర్, విజయనగరం

'మట్కా' పూర్ణా మార్కెట్

నాగార్జున హీరోగా నటించిన 'శివమణి' సినిమాలో వచ్చే పూర్ణా మార్కెట్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడు చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్ణా మార్కెట్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ప్రేక్షకులు చూడబోతున్నారు. వరుణ్ తేజ్ నటిస్తోన్న 'మట్కా' సినిమా కోసం వింటేజ్ వైజాగ్ బ్యాక్ డ్రాప్‌లో పూర్ణా మార్కెట్ (ప్రస్తుతం లేదు) తోపాటు పలు ప్రాంతాలను రీక్రియేట్ చేశారు. 'పూర్ణా మార్కెట్.. మట్కా.. బిహైండ్ ది గేమ్.. యాక్ట్ 1' అంటూ తాజాగా మేకర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఈ చిత్రం కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేషన్ చేశారు. పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వంలో పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేయనున్నారు. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.

మెగాఫోన్ పట్టిన రేవతి

సౌత్ ఇండియన్ సీనియర్ నటి రేవతి మరోసారి మెగాఫోన్ పట్టారు. వెబ్‌సిరీస్‌కు ఆమె దర్శకత్వం వహిస్తున్నారు. తాను దర్శకత్వం వహిస్తున్న వెబ్‌సిరీస్ షూటింగ్ ప్రారంభమైందని ఆమె తాజాగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేశారు. సిద్ధార్థ్ రామసామి సహాయ దర్శకుడిగా పనిచేస్తున్నట్లుగా చెప్పారు. ఈ వెబ్ సిరీస్‌ను డిస్నీ ఫ్లస్ ఓటిటీ స్ట్రీమింగ్ చేయనుందని వివరించారు. ఇందులో నటిస్తున్న నటీనటులు, పనిచేస్తున్న సాంకేతిక నిపుణులు తదితర వివరాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు వివరించార

ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లో 'మహాకాళి'



'హనుమాన్' తెరకెక్కించిన ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌లో వరుస చిత్రాలు వస్తాయని ఇదివరకే ప్రకటించారు. ఈ క్రమంలో 'జై హనుమాన్' రూపొందుతున్నట్లు గతంలో ప్రకటించారు. ఈ యూనివర్స్‌లో తానొక్కడినే కాకుండా ఇతరుల దర్శకత్వం లోనూ సినిమాలు వస్తాయని తెలిపారు. ఈ క్రమంలో తాజాగా ఈ యూనివర్స్‌లో మూడో చిత్రంగా ఫస్ట్ ఇండియన్ ఉమెన్ సూపర్ హీరో చిత్రం 'మహాకాళి' రాబోతున్నట్లు తాజాగా (గురువారం) ప్రకటించారు. సినిమా ఎనౌన్స్‌మెంట్ గ్లిమ్స్ కూడా డుదల చేశారు. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ మూవీకి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తుండగా ఆర్‌కె దుగ్గల్ సమర్పణలో ఆర్‌కెడి స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాను పాన్ ఇండియాగా ఐమాక్స్ 3డీలో విడుదల చేయనున్నారు. ఇది భారతదేశం నుంచి వస్తున్న మొదటి మహిళా సూపర్ హీరో చిత్రమని మేకర్స్ అభివర్ణించారు.

'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' ఫస్ట్‌లుక్ విడుదల



రాహుల్ విజయ్ హీరోగా, నేహాపాండే హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'ఖేల్‌ఖతమ్ దర్వాజా బంద్'. వేదాన్స్ క్రియేటివ్ వర్క్స్ ఆధ్వర్యంలో అర్జున్ దాస్యన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ నం.4 ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్‌లో హీరో రానా దగ్గుబాటి ఆవిష్కరించారు. చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈ సినిమాకు అశోక్‌రెడ్డి కడదూరి దర్శకత్వం వహిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని మేకర్లు తెలిపారు. అజయ్‌ఘోష్, మురళీధర్‌గౌడ్, గెటప్ శ్రీను, రచ్చరవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ తదితరులు నటిస్తున్నారు.

'గేమ్‌ఛేంజర్' విడుదల ఎప్పుడో?



హీరో రామ్‌చరణ్ నటించిన సినిమా 'గేమ్‌ఛేంజర్'. ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా విడుదల చేస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. చిరంజీవి నటిస్తున్న సినిమా 'విశ్వంభర' ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుందని ఆ సినిమా మేకర్లు ప్రకటించారు. అయితే ఇప్పటికే పలుసార్లు 'గేమ్‌ఛేంజర్' సినిమా వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా మళ్లీ వాయిదా పడుతుందనే ఊహాగానాలు ఇండ్రస్టీలో చక్కెర్లు కొడుతున్నాయి. స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాను రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఒకవేళ మళ్లీ 'గేమ్ ఛేంజర్' వాయిదా పడితే సంక్రాంతి బరిలోకి దిగుతుందనే చర్చ కూడా కొనసాగుతోంది. ఇదే జరిగితే వశిష్ట దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'విశ్వంభర' సంక్రాంతి బరి నుంచి తప్పుకుంటుందనే ఊహాగానాలు పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి.

టెన్నిస్ దిగ్గజం
నాదల్ రిటైర్

మాడ్రిడ్: ప్రపంచ టెన్నిస్ జగత్తులో ఓ లెజెండరీ ఆటగాడి శకం ముగిసింది. మట్టికోట మహారాజు, 22గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత, స్పెయిన్ బుల్ రఫెల్(38) నాదల్ టెన్నిస్ ఆటకు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించాడు. ఈ ఏడాది జరిగే డేవిస్ కప్ తర్వాత మళ్లీ రాకెట్ పట్టనని తెలిపాడు. 2005లో 19ఏళ్లకే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో చరిత్ర సృష్టించిన నాదల్.. ఎక్కువభాగం గాయాలతో పోరాడుతూ టెన్నిస్‌లో కొనసాగాడు. అంతర్జాతీయ టెన్నిస్‌లో ఎన్నో చిరస్మరణీయ విజయాలు సాధించిన నాదల్.. 2005లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లో అప్పటి స్టార్ రోజర్ ఫెదరర్‌తో మరపురాని ఫైనల్ ఆడాడు. ఫైనల్లో ఫెదరర్‌ను ఓడించి తొలి కెరీర్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలోనే తర్వాత టెన్నిస్ జగత్తును శాసించగల సత్తా ఉన్న ఆటగాడిగా అందరి మన్ననలు పొందాడు. ఇక 2006, 2007లో వరుసగా వింబుల్డన్ ఫైనల్లో ఫెదరర్ చేతిలో ఓడిన రఫా.. 2008లో విజేతగా అవతరించాడు. టైటిల్ పోరులో స్విస్ స్టార్‌తో నువ్వా-నేనా అన్నట్టు తలపడ్డాడు. చివరకు 5సెట్ల థ్రిల్లర్‌లో స్పెయిన్ బుల్‌ను విజయం వరించింది. ఆ ఫైనల్ మ్యాచ్‌ను విశ్లేషకులే కాదు టెన్నిస్ అభిమానులు సైతం గ్రేటెస్ట్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌గా అభివర్ణిస్తుంటారు.

'కెరీర్ గోల్డెన్ స్లామ్'

టెన్నిస్‌లో కెరీర్ 'గోల్డెన్ స్లామ్' 2010లో నాదల్ సాధించాడు. 'గోల్డెన్ స్లామ్' అంటే.. ఆ ఏడాదిలో నాలుగుకు నాలుగు గ్రాండ్‌స్లామ్స్ గెలుపొందడం అన్నమాట. 2010లో నాదల్ వరుసపెట్టి ఫ్రెంచ్, వింబుల్డన్, యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్స్ కొల్లగొట్టాడు. అంతేకాదు 2008 ఒలింపిక్స్‌లో పసిడితో మెరిసి కెరీర్ గోల్డెన్ స్లామ్ సాధించాడు. ఆండ్రూ అగస్సీ తర్వాత ఈ ఘనత సొంతం చేసుకున్న రెండో ఆటగాడు నాదల్ మాత్రమే. అలాగే స్వీడన్‌కు చెందిన జోర్న్ బోర్గ్ తర్వాత వరుసగా నాలుగు పర్యాయాలు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ గెలుపొందిన ఆటగాడిగా నాదల్ రికార్డు పుటల్లోకెక్కాడు.

2006 నుంచి 2008 మధ్య ఫెదరర్‌ను నాలుగు సెట్లలోనే మట్టికరిపించి క్లే కోర్టు కింగ్‌కు ఆవిర్భవించాడు రఫా. మట్టి కోర్టుపై తనకు తిరుగులేదని చాటుతూ.. మకుటం లేని మహరాజుగా వెలుగొందిన నాదల్ రికార్డు స్థాయిలో 14 ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లు గెలవడం విశేషం. రెండేండ్ల క్రితం(2022) ఫెదరర్ వీడ్కోలు తర్వాత.. నాదల్, జకోవిచ్‌లు దాదాపు ప్రతి టైటిల్ పోరులో తలపడ్డారు. ఈ క్రమంలో 2023 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తొడకండరాల గాయం నాదల్ కెరీర్‌ను ప్రశ్నార్థకంగా మారింది.

ఆ గాయం నుంచి కోలుకుంటూ.. రాకెట్ పడుతూ వచ్చిన అతడు ఇక అలిసిపోయానంటూ వీడ్కోలు పలికేశాడు.

కెరీర్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు...

ఆస్ట్రేలియన్ ఓపెన్	: 2009, 2022
ఫ్రెంచ్ ఓపెన్	: 2005, 2006, 2007, 2008, 2010, 2011, 2012, 2013, 2014, 2017, 2018, 2019, 2020, 2022
వింబుల్డన్	: 2008, 2010
యుఎస్ ఓపెన్	: 2010, 2013, 2017, 2019
2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో స్వర్ణం	

ఆస్ట్రేలియా మహిళలపై గెలిస్తేనే..
హర్మన్ ప్రీత్ సేనకు సెమీస్ ఛాన్స్

దుబాయ్: ఐసిసి మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ సెమీస్‌కు చేరాలంటే చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై తప్పనిసరిగా గెలవాలి. ఈ లీగ్‌లో బుధవారం శ్రీలంకపై భారీ విజయాన్ని సొంతం చేసుకున్న టీమిండియా.. శనివారం జరిగే నాల్గో, చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. తొలి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం టీమిండియా సెమీస్ బోర్డ్‌పై పెను ప్రభావాన్ని చూపింది. శ్రీలంకపై భారీ గెలుపుతో సెమీస్ అవకాశాలను అమాంతం పెంచేసుకుంది. ఇక చివరి మ్యాచ్‌లో బలమైన ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది. అయితే, తాము కేవలం విజయం సాధించడమే కాకుండా.. నెట్ రన్‌రేట్‌ను మరింత మెరుగుపర్చు కునేలా ఆడతామని భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్పష్టం చేసింది. లంకపై అర్ధ సెంచరీ సాధించిన హర్మన్... పాకిస్తాన్‌తో మ్యాచ్ సందర్భంగా మెడ నొప్పి నుంచి కోలుకున్నట్లు తెలిపింది. శ్రీలంకపై అన్ని విభాగాల్లో మేం రాణించాం. ఫీల్డింగ్‌లో చాలా మెరుగుదల చూపించాం. క్యాచ్‌లు జారవిడచ లేదు. మైదానంలో చురుగ్గాం కదిలాం. మ్యాచ్ ప్రారంభానికి ముందు బ్యాటింగ్ చేయడంపై చర్చించుకున్నాం. కనీసం ఏడు నుంచి ఎనిమిది రన్‌రేట్ కంటే ఎక్కువగా పరుగులు చేయాలని భావించాం. బ్యాటింగ్‌కు కాస్త ఇబ్బంది గా అనిపించినా మంచి ఆరంభం సాధించాం. కనీసం 160కు పైగా పరుగులు చేసి భారీ మార్జిన్‌తో గెలవాలని అనుకున్నాం. అప్పుడే నెట్ రన్‌రేట్ పెరిగే అవకాశం ఉంటుంది. కేవలం మేం గెలిచి రెండు పాయింట్లను ఖాతాలో వేసు కోవాలనే లక్ష్యంతో కాకుండా.. రన్‌రేట్‌పైనా దృష్టిపెట్టాం. మా బ్యాటర్లు, మా బౌలర్లు అద్భుతంగా ఆడుతున్నప్పుడు కెప్టెన్‌గా సంతోషంగా అనిపిస్తుంది" అని హర్మన్ వెల్లడించింది.

బ్రూక్ 317, రూట్ 262
ఇంగ్లండ్ 823/7

ముల్తాన్: పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో ఇంగ్లండ్ జట్టు రికార్డు స్కోర్ నమోదు చేసింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో బజ్‌బాల్ ఆటతో నాల్గో అత్యధిక స్కోర్ చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్(317) తొలి ట్రిపుల్ సెంచరీకి తోడు మాజీ కెప్టెన్ జో రూట్(262) ద్విశతం కదం తొక్కారు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 454 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో ఇంగ్లండ్ జట్టు గురువారం 7వికెట్ల నష్టానికి 823 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఆ జట్టుకు 267పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. పాకిస్తాన్ బౌలర్లలో నసీం షా, సైమ్ అయూబ్ చెరో రెండు వికెట్లు తీయగా.. షాహీన్ అఫ్రిది, ఆమెర్ జమాల్, అఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్తాన్ జట్టు నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 152పరుగులు చేసింది. అబ్దుల్లా షఫీక్ 0, సైమ్ అయూబ్ 25, షాన్ మసూద్ 11, బాబర్ ఆజమ్ 5, సౌద్ షకీల్ 29, మొహమ్మద్ రిజ్వాన్ 10 పరుగులు చేసి ఔటయ్యారు. అఘా సల్మాన్ (41), అమెర్ జమాల్ (27) క్రీజ్‌లో ఉన్నారు.

రూట్-బ్రూక్ రికార్డు భాగస్వామ్యం

రూట్-బ్రూక్ కలిసి నాలుగో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. రూట్(262; 375 బంతుల్లో 17 ఫోర్లు).. హ్యారీ బ్రూక్(317: 322 బంతుల్లో 29ఫోర్లు, 3 సిక్సర్లు)తో 454 రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి రికార్డు పుటల్లోకెక్కారు. దీంతో 2015లో ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, ఆడం వోజెస్‌లు పేరిట ఉన్న 419 పరుగుల రికార్డు బద్దలైంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68